కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
ఆదివారం 9, మార్చి 2025 16 పేజీలు

## మహిళా సాధికారికతోనే సమాజ అభివృద్ధి



16లో.. జిల్లా ఎస్పి అశోక్ కుమార్

రిజిస్ట్రేషన్ ఆఫీసు నుండి ఒక చిట్టి అనుమతి

అనేక చిట్టీలు అనుమతి లేకుండానే నిర్వహణ

నిర్వాహకులు చిట్టీల డబ్బులతో భూములు కొనుగోలు

చిట్టి వచ్చిన వ్యక్తికి డబ్బులు ఇవ్వక ప్లాట్లు తీసుకోమని బలవంతం

మితిమీరుతున్న చిట్ ఫండ్‌ల ఆగడాలు

యథేశ్చగా జీరో దందా

తనిఖీలు చేయని అధికారులు

ప్రభుత్వాదాయానికి గండి



2లో..

# జోరుగా చిట్ ఫండ్స్ దందా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త : ప్రభుత్వం నిబంధన ప్రకారము చిట్టి ఫండ్స్ కార్యక్రమాలు నిర్వహించుకోవలసి ఉండగా దానికి విరుద్ధంగా ఒక చిట్టి మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకుని, అనేక చిట్టీలు ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండానే నిర్వహిస్తూ చిట్టీలు వేసిన వ్యక్తులకు చిట్టి కాలం పూర్తయిన తర్వాత డబ్బులు ఇవ్వక తీవ్ర ఇబ్బందులు పెడుతున్నట్లు బాధితులు పేర్కొంటున్నారు తెలంగాణ రాష్ట్రంలో ని కొన్ని జిల్లాలోని పలు రిజిష్టర్డ్ చిట్స్‌లో ప్రస్తుతం నకిలీల చీట్స్ దందా నడుస్తోంది. కొన్ని చిట్‌ఫండ్‌లో గడువు తీరి చీట్స్ అయిపోయిన కానీ సంవత్సరాలు గడుస్తున్నా కానీ చిట్ డబ్బులు చెల్లించకుండా తినిపించుకుంటున్నారని బాధితులు పేర్కొంటున్నారు.

16లో..

SUSPENDED

## జిల్లా అబ్కారీ శాఖ అధికారి, ,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్

# సస్పెండ్

2లో..

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిత్ర రెస్టారెంట్ అండ్ బార్ సంబంధించి ప్రభుత్వ ఆదేశాలు మరియు నియమ నిబంధనలు పాటించకుండా ట్రేడ్ లైసెన్స్ లేకుండానే బి లైసెన్స్ రెన్యువల్ చేసి, క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరిస్తూ జిల్లా యంత్రాంగానికి ఇబ్బందులు గురి చేసినందుకు, సిరిసిల్ల జిల్లా అబ్కారీ శాఖ అధికారి ఎస్. పంచాక్షరి, తప్పుడు వివరాలు నివేదికలను సమర్పించినందుకు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గులాం ముస్తఫా లను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గిటే మహేష్ బాబాసాహెబ్



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గిటే మహేష్ బాబాసాహెబ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా..

## మెగా లోక్ అదాలత్ ద్వారా కేసులకు సత్వర పరిష్కారం

### జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి

వేములవాడ టౌన్ ప్రభాతవార్త: మెగా లోక్ అదాలత్ ల ద్వారా కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి అన్నారు. జాతీయ న్యాయసేవా సాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో మెగా లోక్‌అదాలత్ జరిగింది. అందులో భాగంగా వేములవాడ కోర్టులో మెగా లోక్ అదాలత్ ద్వారా..... కేసులను పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ ద్వారా పరిష్కారానికి అవకాశం ఉన్న కేసులను ఈ అదాలత్ లో పరిష్కరించుకోవాలని సూచించారు. అదాలత్ తీర్పునకు అప్పీల్ ఉండదని అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం రాజీయే రాజమార్గమని అన్నారు.



16లో..

# జోరుగా చిట్ ఫండ్స్ దందా






### మొదటి పేజీ తరువాయి..

చిట్ ఫండ్స్ సంస్థలు చేస్తున్న మోసాలు ఎన్నో మరెన్నో చిట్ ఫండ్ సంస్థలు మావి రిజిస్టర్ చీట్స్ అని చిట్టిలు కట్టించుకుంటు తప్పించుకు తిరుగుతున్న యజమానులు ఇదే అదునుగా భావించి చీట్స్ సంస్థలలో పనిచేస్తున్న సిబ్బంది తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. సంస్థలలో పనిచేసే మేనేజర్లు, ఫోర్మేన్లు వారు తమ తమ బ్రాంచ్ లలోని చీట్స్ యొక్క సమాచారాన్ని చీట్స్ సబ్ రిజిస్టర్ కి తప్పుడు సమాచారాన్ని అందించి చీట్స్ సరిగా న్ చేస్తున్నాం అని చెపుతూ చీట్స్ నిర్వహిస్తున్నారు అసలు చీట్స్ బైల ప్రకారం చిత్తి ఎత్తుకున్న వారికి సమయానికి డబ్బులు ఇవ్వడం లేదు.

చిట్టి వేసిన వ్యక్తి చిట్టి పగిలిన తర్వాత వారంనుండి15 రోజులలో డబ్బులు ఇవ్వాలి కానీ నెలలు గడుస్తున్నా ఇవ్వడం లేదని బాధితులు పేర్కొంటున్నారు. చిట్టి కట్టిన వ్యక్తి గడువు ముగిసిన తరువాత చిట్టి డబ్బులు మొత్తం సంవత్సరాలు గడుస్తున్న తప్పించుకు తిరుగుతున్నారు ఇదే విషయాన్ని వారి వారి పరిధిలో గల జిల్లా చీట్స్ రిజిస్టర్ కి లేఖల ద్వారా , సమాచార హక్కు చట్టం ద్వారా బాధితులు సమాచారాన్ని సేకరింకి , రిజిస్టర్ ఆఫీసులో డిపాజిట్ చేసిన డబ్బును ఇవ్వకుండా అపమని లెటర్ ద్వారా విన్నవించుకున్న కానీ అధికారులు డిపాజిట్ లను వారికి తిరిగి ఇచ్చారు . ఇప్పటివరకు కూడా బదితులకు డబ్బులు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నారు వరంగల్ కేంద్రంగా కొన్ని చిట్ ఫండ్స్ సంస్థలు నడుపుతూ బాధితులకు అన్యాయం చేస్తున్నారు ఈ విషయంపై వారి వారి పరిధిలోని స్టేషన్స్ లో ఎఫ్ ఐ ఆర్ లు చేపించిన కానీ చీట్స్ యజమానులు పెద్దల అండదండలతో బౌన్సర్లను పెట్టుకొని చిట్టి డబ్బులు అడిగిన వారిని బయపెట్టిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ తప్పించుకు తిరుగుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిట్టిలు డబ్బులు కట్టిన బాధితులు గతకొన్ని రోజులుగా చిట్ ఫండ్స్ ఆఫీసుల ముందు యజమానుల ఇంటి ముందు రోజుల తరబడి నిరాహారదీక్ష చేస్తున్న కానీ పట్టించుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు కొన్ని రోజుల క్రితం అక్షర చీట్స్ చైర్మెన్ పేరాల శ్రీనివాసరావు డైరెక్టర్లు పై కేసులు నమోదు అయిన డబ్బులు చెల్లించడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . కేసు పెట్టినప్పటికీ అనేకమంది అరెస్టు కాలేదని , చీట్ ఫండ్స్ యజమానులు ఎందుకు పనికిరాని భూములను కస్టమర్లకు అంటగడుతూ వాళ్ళు పబ్బం గడుపుకుంటున్నారు. వీరి వీరి పిల్లలను విదేశాలలో చదివిపిస్తూ బాధితులకు అన్యాయం చేస్తున్నారు కొన్ని రోజుల క్రితం ప్రజా దర్బర్ లో మంత్రి కి బాధితుల పక్షన ఒక వినతి పత్రాన్ని అందచేసిన కానీ దానిపై ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు అని బాధితులు పేర్కొంటున్నారు ఇక మీదట అయిన ప్రభుత్వం బాధితుల పక్షాన నిలబడి అందరికి డబ్బులు ఇప్పించాలిసిందిగా కోరుతున్నారు

### సభ్యుల డబ్బులతో రియల్ఎస్టేట్ వ్యాపారాలు
### చిట్ డబ్బుల కింద ఫ్లాట్ తీసుకోవాలని బాధితులని బలవంతం
### ఒక రిజిష్టర్డ్ చిట్ పేరుతో 10 నుంచి 20 జీరో చిట్స్
### 15 రోజుల్లో చెల్లించాల్సి న డబ్బులు సంవత్రాలు గడుస్తున్నా
### ఇవ్వకుండా బాధితులను వేధింపులు గురిచేస్తున్న యజమానుల

తెలంగాణ లోని కొన్నిజిల్లాలోని పట్టణాలలోని, గ్రామాలలోని వ్యక్తులు వారి వారి అవసరాల కోసం ఉపయోగపడుతాయి అని చిట్ఫండ్లో చిట్ వేశారూ కానీ కొన్నిరోజుల తరువాత ఆ చిట్ ఎత్తుకునిఅన్ని ష్యూరిటీలు సమర్పించిన 15 రోజుల వ్యవధిలో చిట్ఫండ్ నిర్వాహకులు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. యడాదులు గడుస్తున్నా ఆ చిట్కు సంబంధించిన డబ్బులు ఇవ్వకుండా వేధిస్తున్నారు. బాధితులు ఒక రోజు గట్టిగా నిలదీయడంతో తమకు డబ్బులు సరిగా వసూలు కావడం లేదని, చిట్ డబ్బులు ఇప్పుడు ఇవ్వబోమని చెప్పారు. తమకు హైదరాబాద్ , కొన్ని జిల్లాలలో రియల్ ఎస్టేట్ వెంచర్ ఉందని, అందులో ఫ్లాట్ తీసుకుని మిగతా డబ్బులు చెల్లించాలని బలవంతం చేయడం ప్రారంభించారు. దీంతో కొందరు దిక్కుతోచని స్థితిలో తీసుకుంటున్నారు కొందరు డబ్బులు రాక బాధ పడుతున్నారు. ఇదే విషయాన్ని కొందరు బాధితులు దేశ రాష్ట్రపతికి మెయిల్ చేయగా వారు స్పందించి సీసీ కి పంపడం జరిగింది దీనిపై పోలీస్ వారు సరిగా స్పందన కరువైనదీ అని వాపోతున్నారు. తెలంగాణ లోని జిల్లాలోని పలు రిజిష్టర్డ్ చిట్స్లో ప్రస్తుతం ఇదే దందా నడుస్తోంది. ఒక్కో చిట్ఫండ్లో ఆరు నెలల నుంచి ఏడాది వరకు చిట్ డబ్బులు చెల్లించకుండా తిప్పించుకుంటున్నారు. కొందరు కోర్టులో ఫిర్యాదు చేస్తుండగా, మరి కొందరు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నారు. కొన్ని జిల్లాలలో ప్రతి రోజు 3 నుంచి 5 ఫిర్యాదులు అందుతున్నట్లు పోలీసులు తెలిపారు. చిట్ఫండ్స్ నిర్వాహకులు సభ్యుల డబ్బులతో రియల్ఎస్టేట్ వ్యాపారం చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

### యథేచ్ఛగా జీరో దందా

నిర్వాహకులు రిజిష్టర్డ్ చిట్ ఒకటి నడుపుతూ దానికి సమాంతరంగా 10 వరకు జీరో చిట్స్ నడిపిస్తున్నారు. జీరో చిట్ బాధితులే అధికంగా ఉన్నారు. రిజిస్ట్రార్కు, కోర్టులో, పోలీసులకు ఫిర్యాదు చేసిన సమయంలో జీరో చిట్ విషయం బయటపడుతున్నది. అప్పటి వరకు తాము రిజిష్టర్డ్ చిట్ సభ్యులుగానే భావిస్తున్నారు. ఒక చిట్ సభ్యుడు చిట్ ఎత్తుకున్న వెంటనే రోజుల్లో అతడు ష్యూరిటీలు చెల్లించిన వెంటనే డబ్బులు అందించాలి. ఒక వేళ ష్యూరిటీలు చెల్లించడంలో జాప్యం జరిగితే ఆ చిట్ సభ్యులు మొత్తం డబ్బులు ప్రత్యేకంగా ఖాతాలో జమచేయాలని నిబంధనలు ఉన్నాయి. ఏ చిట్ఫండ్ ఈ నిబంధనలు పాటించడం లేదు.

### పట్టించుకోని అధికారులు

చిట్ఫండ్స్ లావీదేవీలు నిబంధనల ప్రకారం నిర్వహించేలా, సభ్యులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చిట్ డబ్బులు నిర్ధేశించిన కాల వ్యవధిలో చెల్లించేలా చర్యలు తీసుకోవాల్సి న చిట్ రిజిస్ట్రార్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫలానా చిట్ఫండ్స్లో మోసం జరిగిందని, తనకు రావాల్సి డబ్బులు సకాలంలో చెల్లించడం లేదని ఎవరైనా సభ్యుడు చిట్ రిజిస్ట్రార్ అధికారుల వద్దకు వెళితే కనీసం ఫిర్యాదు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదు చేస్తే ఏమొస్తుంది? వారితో మాట్లాడిస్తా..పరిష్కరించుకో అని ఉచిత సలహా ఇస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని జిల్లాలలో గడిచిన ఐదేళ్ళలో వందలకిపైగా రిజిష్టర్డ్ చిట్ఫండ్స్ బోర్డు తిప్పేయటంతో సభ్యులు 500 నుంచి 800కోట్ల వరకు నష్ట పోయారు. బాధితులు కొందరు అప్పట్లో కరీంనగర్ చిట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. పైగా దీనిలో తాము చేసేది ఏమీ లేదని, చిట్ఫండ్స్కు సభ్యులకు మధ్యవర్తిగా వ్యహరించడం తప్ప ఏమీ చేయలేమని చెప్పటం గమనార్హం. రిజిష్టర్డ్ చిట్స్ కానందున తాము చర్యలు తీసుకునే అవకాశం లేదని తప్పించుకుంటున్నారు. చిట్ఫండ్స్లో రిజిష్టర్డ్ చిట్స్ నడుస్తున్నాయా? జీరో చిట్స్ నడుస్తున్నాయా? అనేది అధికారులు పర్యవేక్షి ంచి చిట్స్ సభ్యులకు నష్టం కలుగకుండా చూడాల్సిందిపోయి జీరో చిట్స్లో సభ్యులకు ఏ విధంగా న్యాయం చేస్తామని అనడం ఎంత వరకు సబబని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

### కనీస తనిఖీలు కరువు

చిట్ఫండ్స్, ఫైనాన్స్ల నిర్వహణ, లావాదేవీలను చట్ట బద్ధం చేయడానికి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ కార్యాలయం పని చేస్తుంటుంది. చిట్ఫండ్స్లో నిర్వహించే అన్ని చిట్స్ను చట్టబద్ధం చేయడానికి ప్రత్యేకంగా జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒక చిట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఉంటారు. జిల్లాలోని అన్ని చిట్ఫండ్స్, ఫైనాన్స్లలో ఆర్థిక లావాదేవీలు చట్టబద్ధంగా జరిగే విధంగా చూడడం ఈ చిట్స్ సబ్రిజిస్ట్రార్ బాధ్యత. రెగ్యులర్గా చిట్ఫండ్స్ లావాదేవీలను తనిఖీలు చేసి అక్రమాలు చోటు చేసుకుంటే ఆ సంస్థ రిజిస్ట్రేషన్ రద్దు చేయడమే కాకుండా సంస్థకు చెందిన ఆస్తులను సీజ్ చేసి బాధితులకు చెల్లించే విధంగా న్యాయం అందించే అధికారం చిట్స్ అసిస్టెంట్ రిజిస్ట్రార్కు, జిల్లా రిజిస్ట్రార్లకు ఉంటుంది. కాని జిల్లాలో జరుగుతున్నది అందుకు విరుద్దంగా ఉంది. ఉమ్మడి జిల్లా తెలంగాణ వ్యాప్తంగా కొన్ని వైల చిట్ఫండ్స్ ఉన్నాయి.

ఈ చిట్ఫండ్స్లలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి లావాదేవీలకు చట్ట బద్దత కల్పించే విధి చిట్స్ అసిస్టెంట్రిజిస్ట్రార్ అధికారులదే. కాని ఏనాడు జిల్లాలోని ఏ ఒక్క చిట్ఫండ్స్లకు తనిఖీల కోసం వెళ్ళడం లేదు. చిట్ఫండ్స్ నిర్వాహకులే ప్రతి నెల వారి ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలతో కూడిన పత్రాలను రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ కార్యాయలం తీసుకువచ్చి తాము రిజిష్టర్ అయిన చిట్స్నే నడుపుతున్నామని మినిట్స్ సమర్పిస్తున్నారు. ఈ రికార్డులతో పాటే ప్రతినెలా క్రమం తప్పకుండా మామూళ్లు కూడా ముట్టజెబుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొద్ది రోజుల క్రితం నుండి చిట్ ఫండ్స్ సంస్థల ముందు ధర్నాలు చేస్తున్నారు కానీ ఫలితం శూన్యం కొన్ని జిల్లాల వ్యాప్తంగా బాధితులు ప్రతిరోజు చిట్ఫండ్స్ చుట్టూ కాళ్ళుఅరిగేలా తిరిగి వేసారి చివరకు పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నారు. అయినప్పటికీ వారికి న్యాయం లభించడంలేదు. ఉన్నతాధికారుల స్పందించి చిట్టి పండులలో చిట్టీలు వేసిన వ్యక్తులకు మ్యాచురిటి ఆయన డబ్బులు వెంటనే అందజేయాలని బాధితులు కోరుతున్నారు.

### బాధితులకు న్యాయం చేసి డబ్బులు ఇప్పించాలి

**బోనగిరి సురేష్ , వ్యవసాయ దారుడు, జగిత్యాల**
**అక్షర చిట్ ఫండ్స్ బాధితుడు**



తెలంగాణ రాష్ట్రం లో వున్న బాధితులు వాళ్ల కమిషనరేట్ పరిధిలో ఎఫ్ఐ అర్ ఫైల్ చెపించారు. పోలీస్ వాళ్ల నుంచి బాధితులు కోరుకునేది, చార్జిషీట్ తొందరగా వేసి చట్టం ముందు అక్షర గ్రూపు చైర్మన్, డైరెక్టర్స్ నీ దోషులుగా నిలబెట్టి బాధితుల పక్షాన నిలబడి, సత్వర న్యాయం చేయగలరని విన్నపం

### మేము వృద్ధాప్యంలో ఉన్నాం డబ్బులు త్వరగా ఇప్పించాలి

**గట్ల రాజారెడ్డి, రిటైర్డ్ లెక్చరర్**



నేను రిజిస్టర్ చిట్ఫండ్ అని చెప్పి, నా మరియు నా యొక్క భార్య మెడికల్ అవసరాల రీత్యా చిట్టీలు వేయడం జరిగింది కానీ వాళ్ల మోసపూరిత ప్రకటనలు ఇచ్చి ఆ చిట్టి లనే ఎఫ్ డి లుగా చేయించి, మీకు డబ్బులు రావు కేవలం ప్లాట్లు ఇస్తాము తీసుకోండి అని బలవంతంగా రుద్దడానికి ప్రయత్నం చేశారు, ఈ పరిస్థితులలో నేను కరీంనగర్ సిపి ద్వారా కేసు చేయడం జరిగింది వారు స్పందించి కరీంనగర్ జిల్లాలోని దేశరాజు పల్లి లో గల ఆస్తులు సీజ్ చేయడం జరిగింది . అదేవిధంగా అక్షరా గ్రూప్ యొక్క స్థిరాచరాస్తులు మొత్తం సీజ్ చేసి బాధితులకు సత్వర న్యాయం చేకూర్చు చేకూర్చాలని ముఖ్యమంత్రి ని వేడుకుంటున్నాను.

### బాధితులకు న్యాయం జరగాలి.. డబ్బులు అందజేయాలి

**గంప సంతోష్, గోదావరిఖని, అక్షర చిట్ ఫండ్ బాధితుడు**



తెలంగాణ రాష్ట్రం లో వున్న కమిషనర్ ఆఫ్ పోలీస్ లకు , అన్ని కమిషనరేట్ పరిధిలో వున్న అక్షర గ్రూపు ప్రాపర్టీస్ గవర్నమెంట్ అటాచ్ చేసుకునేలా డి జి పి కి, సీఐడీ కి లెటర్ రాసి కరీంనగర్ సీపీ వారు తీసుకున్నట్లు ప్రత్యేక చొరవ తీసుకొని అక్షర గ్రూపు బాధితులకు సత్వర న్యాయం చేయగలరని మా అక్షర బాధితులు విన్నపం.

నేను భారత రాష్ట్రపతి కి మెయిల్ చేయగా వారు స్పందించి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని సీసీకి మెయిల్ చేశారు అలాగే మన తెలంగాణ ప్రభుత్వం కూడా బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని బాధితుల పక్షాన కోరుకుంటున్నాను.

### డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలి

**నిర్మల, బట్టి ప్రోలు గుంటూరు జిల్లా**
**అక్షర బాధితురాలు**



అక్షర హన్మకొండ సెంట్రల్ ఆఫీసును అమ్మే ప్రయత్నంలో అక్షర చైర్మన్ శ్రీనివాస్ రావు వున్నాడు. ఈ ప్రాపర్టీ గవర్నమెంట్ కి అటాచ్మెంట్ చేయించాలి అక్షర ప్రాపర్టీస్ ఎక్కడ ఎక్కడ ఉన్నాయో కనుక్కొని మీ పరిధిలో వున్న సీపీ కి కంప్లయింట్ చేసి కరీంనగర్ సీపీ వారు అటాచ్మెంట్ చెపించినట్లు సీఐడీ, డీజీపీ గారికి లెటర్ రాపించి తెలంగాణలో వున్న చిట్ఫండ్ అన్ని ప్రాపర్టీస్ అటాచ్మెంట్ చెపించాలి, అప్పుడు వారు ఆడే ఈ డ్రామాలు ఆగుతాయి, అప్పుడు మాకు న్యాయం జరుగుతది.

# అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న యూట్యూబ్ విలేఖరి అరెస్ట్

మెట్ పల్లి, ప్రభాతవార్త:




మెట్ పల్లి పరిసర ప్రాంతాల్లో అమాయకుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ప్రభుత్వ అధికారులపై నిరాధారణ ఆరోపణలు చేస్తున్న ఓ యూట్యూబ్ విలేఖరి గట్టిపెల్లి రాజశేఖర్ అనే వ్యక్తిని శనివారం కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు మెట్ పల్లి ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పట్టణానికి చెందిన రాజశేఖర్ జగిత్యాల జిల్లా పొలస గ్రామానికి చెందిన వ్యక్తి. రాజశేఖర్ కొంతకాలంగా విలేకరిగా చెప్పుకుంటూ జీవిస్తూ.. ఆర్ ఆర్ న్యూస్ పేరిట యూట్యూబ్ ఛానల్ నిర్వహిసు న్నాడు. ఇతనికి ఇతర ఆదాయ మార్గాలు లేకపోవడంతో విలేకరి ముసుగులో అమాయక ప్రజలు, వ్యాపారులు, ప్రభుత్వ అధికారులను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నాడు. వివిధ సమస్యలతో ఉన్న అమాయక ప్రజలను గుర్తించి తాను విలేకరినని, పోలీసులతో పరిచయాలు ఉన్నాయని నమ్మించి వారి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి డబ్బులు వసూలు చేసేవాడని సిఐ తెలిపారు. గతంలో కూడా ఇలా రెండు మూడుసార్లు మెట్పల్లి సీఐ వద్దకు కొందరిని తీసుకెళ్లి పైరవీ చేసి డబ్బులు సంపాదించాలని ప్రయత్నించాడని తెలిపారు. కానీ పైరవీలకు అవకాశం ఇవ్వకుండా బాధితులతో సిఐ నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీంతో సీఐ నిరంజన్ రెడ్డి ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయతించగా.. ఈ క్రమంలో ఫిబ్రవరి 12, 2025న రాజేశ్వరరావుపేటలో అక్రమ మొరం రవాణాను అడ్డుకోవడానికి వెళ్లిన ఇరిగేషన్ సబ్ డివిజన్ డీఈఈ లక్కంపల్లి అరుణోదయ్ కుమార్ ను కొందరు వ్యక్తులు అడ్డుకుని, బ్లాక్ మెయిల్ చేసి రూ. లక్ష 50 వేలు వసూలు చేసినట్లు రాజశేఖర్ తెలుసుకున్నాడు. దీంతో నిందితుడు కూడా డీఈఈ అరుణోదయ్ కుమార్ను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేయాలని పథకం వేశాడు. మార్చి 5, 2025న ఎస్ఆర్ఎస్పీ క్యాంపులో అరుణోదయ్ కుమార్ ఉండగా రాజశేఖర్ అతన్ని బెదిరించి రూ. లక్ష డిమాండ్ చేశాడు. లేకపోతే తన న్యూస్లో తప్పుడు కథనాలు ప్రచురిస్తానని, చంపేస్తానని బెదిరించాడు. భయపడిన అరుణోదయ్ కుమార్ తన వద్ద ఉన్న రూ.5 వేలను రాజశేఖర్కు ఇచ్చి మిగతా డబ్బులు తర్వాత ఇస్తానని చెప్పాడు. ఆ తర్వాత రాజశేఖర్ ఈ విషయాన్ని అడ్డుపెట్టుకుని సీఐ, మెట్పల్లి పోలీసుల ప్రతిష్టను దెబ్బతీయాలని భావించి సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేశాడు. తన వాట్సాప్ గ్రూపులో ఓ రౌడీ షీటర్ ఇరిగేషన్ అధికారి నుండి అక్షరాల లక్ష 50 వేలు తీసుకున్నాడని సీఐకి ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదని తప్పుడు కథనాన్ని ప్రచురించాడు. ఈ వార్తను చూపి అరుణోదయ్ కుమార్ ను మళ్లీ బ్లాక్ మెయిల్ చేసి మిగతా డబ్బులు డిమాండ్ చేశాడు. దీంతో డీఈఈ పిర్యాదు మెరుకు రాజశేఖర్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

---

# లిటిల్ జీనియస్ హైస్కూల్ ఎన్సిసి విద్యార్థుల 2 కి.మీ. పరుగు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక లిటిల్ జీనియస్ హైస్కూల్ ఎన్సిసి విద్యార్థినిలు రెండు కిలో మీటర్ల పరుగు నిర్వహించారు. మేయిన్ రోడ్ పై వున్న క్రిష్ణమందిరం నుండి బస్టాండ్ లోని అంబేద్కర్ చౌక్ వరకు పరుగు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9వ తరగతి న ఎన్సీసీ విద్యార్థినిలు మధురిమ , జాహ్నవి లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని రిజర్వేషన్ సదుపాయాలు వుపయోగించుకుని ప్రతీ అవకాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానంలో నిలవాలని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ మాట్లాడుతూ మహిళలు, ఆడవాళ్లు ఒకప్పుడు గడపదాటి వచ్చేవారు కాదని ప్రస్తుతం కాలంలో మార్పులు వారు చదువుకోవడం వలన అన్నిరంగాల్లో రాణిస్తూ ఇతర మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన 9 వ తరగతి విద్యార్థినిలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తదనంతరం జెండా వూపి పరుగును ప్రారంభించారు. ఆ తర్వాత పాఠశాలలో సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ , పాఠశాల డైరెక్టర్ కొత్త రాజు , పాఠశాల అడ్వైజర్ కటుకం శంకర్ , ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద , ప్రీ ప్రైమరీ ప్రిన్సిపల్ సంధ్యారాణి , ప్రమీల , సుధాకర్ ,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు......... గ్రీన్ వుడ్ పాఠశాలలో.... అంతర్జాతీయ మహిళల దినోత్సవము సందర్భంగా గ్రీన్ వుడ్ పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించారు. ఈ క్విజ్ పోటీని ఎంతో ఆసక్తికరంగా,శ్రద్ధ వహించి ఈ కార్యక్రమాన్ని విద్యార్థిని విద్యార్థులు విజయవంతం చేయడం జరిగింది. ఈ క్విజ్ పోటిలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను గ్రీన్ వుడ్ పాఠశాల కరస్పాండెంట్ మోయిస్, ప్రిన్సిపాల్ ఉమెరియా సుల్తానా మరియు అధ్యాపక బృందం అభినందించారు.

---

# ఎస్టియు ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**మున్సిపల్ మహిళా కార్మికులకు సన్మానం**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



స్టేట్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్థానిక ఎస్టియు భవన్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మహిళ కార్మికులను ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్ , బైరం హరికిరణ్ మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ అని, స్త్రీలను సమాజం ఎక్కడ గౌరవిస్తుందో అక్కడ దేవతలను పూజించినట్టేనని, సమాజ మార్పులో మహిళల పాత్ర గణనీయమని, నేటి మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని అన్నారు. మహిళా శక్తి గొప్పదని, అమ్మలా, అక్క లా, చెల్లెలా, అర్ధాంగి గా అన్ని పాత్రలు పోషించే మహిళా పురుషునితో సమానంగా గౌరవ ప్రదంగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్ బద్దం లతా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్టేట్ టీచర్స్ యూనియన్ ప్రతి సంవత్సరం ఒక్కొక్క విభాగంలో సేవలందించిన మహిళలను గుర్తించి సన్మానించడం గొప్ప విషయం అన్నారు . ఈ సంవత్సరం ఎంతో శ్రమకోర్చి అటు ఇంటిని, ఇటు చుట్టూ సమాజాన్ని శుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న మున్సిపల్ మహిళా కార్మికులను సన్మానించడం చాలా గొప్ప విషయం అన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ బద్దం లతా జగన్మోహన్ రెడ్డి ని , పలువురు మున్సిపల్ మహిళా కార్మికులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు సీర్నాంచ రవీందర్ , పాలెపు శివ రామకృష్ణ , జిల్లా మండల నాయకులు బండి శ్రీనివాస్ ,మేకల ప్రవీణ్, సిరిపురం రాజేష్, తిరుపతి చారి, ప్రభాకర్, గంగాధర్, కృష్ణ , నరేష్ , తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

---

# గోవిందు పల్లిలో చోరీ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లెలో ఓ ఇంట్లో అర్ధరాత్రి ఇంటి తాళాలు పగలగొట్టి నగదు, నగలు అపహరిం చుకుపోయారు. బాధితుడు శ్రీ కోటి రాంబ్రహ్మాచారి తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం సాయంత్రం గోవిందు పల్లెలోని తన ఇంటి నుండి బంధువుల ఇంటికి వెళ్లి ఉదయం వచ్చి చూసేసరికి తాళాలు పగలగొట్టి ఉన్నాయని, ఇంట్లోకి వెళ్లి చూడగా సామాను చిందరవందరగా పడేసి ఉన్నట్టు తెలిపారు. ఇంట్లో ఉన్న కత్తులు కొడవలితో బీరువాను పగలగొట్టి అందులో ఉన్న రూ.40 వేల నగదు, మూడు గ్రాముల బంగారం ఎత్తుకెళ్లారని బాధితుడు తెలిపాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

---

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

చందుర్తి ప్రభాతవార్త:





చందుర్తి మండలం మల్యాల గ్రామ శివారులో వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారిలో కల్వర్టు మూలమలుపు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం మల్యాల చెందిన పోతరాజు గంగాధర్ చందుర్తి నుండి మల్యాలకి వెళుతుండగా, సనుగుల గ్రామానికి చెందిన శివరాత్రి రమేష్ మల్యాల నుండి చందుర్తి వెళ్తుండగా మల్యాల గ్రామంలోని కల్వర్టు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం వేములవాడలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. గంగాధర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

# పెళ్లికి ముందు రోజే వరుడి ఆత్మహత్య

**- విషాదంలో ఇరు కుటుంబ సభ్యులు**

మెట్పల్లి,ప్రభాతవార్త:



పెళ్లికి ఒక రోజు ముందు వరుదు ఆత్మహత్య కు పాల్పడగా..వధువు, వరుడు ఇరు కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్న ఘటన మండలంలోని వెల్లుల్ల అనుబంధ గ్రామం రామచన్ద్ర పేట లో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని వెల్లుల్ల గ్రామంలో రామచంద్రంపేట కు చెందిన లక్కంపల్లి కిరణ్(37)అదే గ్రామానికి చెందిన అమ్మాయితో వివాహం నిశ్చయమై ఈనెల 9న పెళ్లి ఉండగా.. తనకు గల అనారోగ్య సమస్యల కారణంగా పెళ్లి తర్వాత గొడవలు జరిగి సమస్యలు వస్తాయేమోనని, పెళ్లి ఇష్టం లేక రాత్రి తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు చున్నీతో ఉరి వేసుకొని మృతిచెందాడు. మృతుని తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

# గంజాయి అమ్మినా... కొన్నా కఠిన చర్యలు

## గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

### సిఐ నిరంజన్ రెడ్డి

మెట్పల్లి,ప్రభాతవార్త:

గంజాయి అమ్మినా, కొన్నా నేరమే నని,అలాంటి వారిని పట్టుకుని కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు. మండలం లోని వేంపేట శివారులో శనివారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు నునవత్ సాయి నాయక్,అజ్మీరా శ్రీను నాయక్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు.వీరి నుండి 200 గ్రాముల గంజాయి,ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.కాగా వీరు నిర్మల్ జిల్లా కొమ్మ గూడెం వద్ద చౌహన్ రమేష్ నాయక్ వద్ద రూ. 3000 లకు గంజాయి కొనుక్కొని, మెట్ పల్లి లో వాటిని చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఎక్కువ ధరకు అమ్ముదామనుకొని వస్తున్నట్టు నిందితులు తెలిపి నట్లు ఎస్ ఐ అన్నారు. పరారీలో ఉన్న చౌహాన్ రమేష్ ను త్వరలోనే పట్టుకొని తగు చర్య తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపినారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మమతా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో హెచ్పీవీ వ్యాక్సిన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల సర్వైకల్ క్యాన్సర్ మహిళలకు రాకుండా నివారిస్తుందని, మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందనన్నారు. ఖరీదైన వ్యాక్సిన్ని తగ్గింపు ధరతో మమత మల్టీ స్పెషల్టీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ నిర్వహిస్తున్నామన్నారు. 150 మంది బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు పిల్లల వైద్యనిపుణులు మిట్టపల్లి రాజేష్, పలమనాలజిస్ట్ నడికట్ల సంతోష్, గైనకాలజిస్ట్ నడికట్ల మధుశ్రీ సంతోష్ లు వివిధ రంగాలలో ప్రతిభ కనబరుస్తు న్నమున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అన్నం లావణ్య, డిప్యూటీ తహసిల్దార్ కొండ్లెపు పద్మ, ప్రభుత్వ ఉపాధ్యాయులు పోతని శ్రీలత, ప్రభుత్వ ఉపాధ్యాయిని, కవయిత్రి కటకం కవిత, ఎస్బిఐ క్యాషియర్ బండి జ్యోతి, పంచాయతీ కార్యదర్శి మిట్టపల్లి మాధవి, మహిళలు, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు స్వీట్ల పంపిణీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువుంటారు అని విశ్వసించే సంస్కృతి మనది అదే భావంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కోరుట్ల పట్టణంలో కోరుట్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని మహిళా పారిశ్యుద్ధ కార్మికులకు ఘనంగా సన్మానించి టవల్స్ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వొడ్నాల రామారావు మాట్లాడుతూ రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అలాగే తెలంగాణ హైకమాండ్ ఈ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించడంతో ఈ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఎల్లప్పుడూ స్త్రీలకి తగు గౌరవం ఇస్తూ వారికి సముచిత స్థానాన్ని అన్నిరంగాల్లో కల్పించే ఏకైక పార్టీ జనసేన అని ముందు ముందు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. యువనాయకులు సాయికృష్ణ మాట్లాడుతూ స్త్రీ లేనిది సమస్త లోకం లేదు అని నేడు ఇంత పెద్ద ఆర్థిక వ్యవస్థ నడిపిస్తున్న ఆర్థిక మంత్రిని, ఎంతో మంది మహిళా క్రీడకరిణులని స్ఫూర్తిగా తీసుకోని విద్యార్థినులు కూడా దేశ భవిష్యత్తు నిర్మాణంలో ముందు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు విజయ్, శశి, సంపత్, సురేష్, శ్రీనివాసచారి, ప్రశాంత్, సంజీవ్, రిషి, సంతోష్, మహేష్, అనిల్, అభినవ్, రంజిత్ లు పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రభాతవార్త ఎలిగేడు

పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రాములపల్లి పంచాయతీ కార్యదర్శి రాచర్ల హరిబాబు అన్నారు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మహిళా ఉద్యోగులను అంగన్వాడీ కార్యకర్తలను ఆశలను ఆయాలను సాల్వాలతో సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలు వంటింటికే పరిమితమైన ఇప్పుడు ఉన్నత విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో పురుషులకన్నా మహిళలే పై చేయి సాధిస్తున్నారన్నారు మహిళలు చదువు ద్వారానే ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పున్నమయ్య సురేష్ అంజలి లలితా శ్రవణ్ కుమార్ మహేష్ లతోపాటు అంగన్వాడీ కార్యకర్తలు ఆశాలు ఆయాలు స్వశక్తి సంఘం సభ్యులు పాల్గొన్నారు

## ఇస్తా రెస్టారెంట్ పై మున్సిపల్ అధికారుల తనిఖీలు

కోరుట్ల, ప్రభాతవార్త:



మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని ఇస్తా రెస్టారెంట్ పై పట్టణ ప్రజల ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు ఇస్తా రెస్టారెంట్ పై దాడులు నిర్వహించి నిల్వ ఉన్న ఆహార పదార్థాలను స్వాధీనపరచుకొని, వినియోగించు నూనె, పాత్రలు క్లీన్ గా ఉన్నాయ లేవ పరిశీలించి సుమారుగా 10,000/ రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వి. రామకృష్ణ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని మరియు హోటల్స్, రెస్టారెంట్ లను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు వాటిని సీజ్ చేయడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ క్రాంతి కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల డిపోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో కోరుట్ల డిపో లోని మహిళా కండక్టర్లు, ప్రతిరోజు బస్సులో ప్రయాణించే కొంతమంది ప్రయాణికులతో నిర్వహించడం జరిగింది. డిపో మేనేజర్ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ డిపో లోని మహిళ కండక్టర్లకు ఆటల పోటీలు నిర్వహించి శాలువాలతో సన్మానించి, బహుమతుల ప్రధానం చేశారూ. ప్రతిరోజు బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు కూడా శాలువాతో సన్మానించి, ప్రశంస పత్రం ను అందించి అభినందించారు. జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మహిళలు, మహిళా ప్రయాణికులు, అధిక సంఖ్యలో డిపో ఉద్యోగులు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## మోటార్ స్టాటరు, పైపులు ధ్వంసం చేసిన దుండగులు

ఓదెల ప్రభాతవార్త.

రైతుల పొలాలకు సాగు నీరు కోసం కరెంటు మోటార్ల స్టార్ట్ డబ్బాలు, పైపులు ధ్వంసం చేసిన సంఘటన ఓదెల మండ్నల ఓదెల గ్రామ శివారులోని ఊర చెరువు వద్ద పొలాలు కు సాగునీరు కొరకు రైతులు కొందరు ఏకమై 2 కరెంటు మోటర్లు ఊర చెరువు వద్ద పిటింగ్ చేసినారు శుక్రవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు మోటారు స్టాటర్ డబ్బాలు, పైపులు ధ్వంసం చేసి చెరువులో పడవేశారని పో కపల్లి ఎస్సై డి రమేష్ కు ఫిర్యాదు చేసినట్లు రైతులు తీర్థాల కుమార్, నాగపురి పైడి, బోడ కుంటి భూమయ్య బేరం తిరుపతి తోపాటు ఇతర రైతులు తెలిపారు ఇటువంటి సంఘటన గ్రామాలలో జరగకుండా చూడాలని ఇటువంటి అగత్యాలకు పాల్పడిన దుండగులను పట్టుకొన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు






## అంబేద్కర్ ను అవమానించిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



సారంగాపూర్ మండలంలోని నగునూరు గ్రామంలో గత మూడు రోజుల క్రితం రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన నిందితుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసి ,అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండలు వేసి అవమానించిన నిందితులను ఇంతవరకు అరెస్టు చేయకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా నిందితులను గుర్తించి వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షిస్తే ఇలాంటి సంఘటనలు జరగవని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్ బద్ది మురళి, భూపెల్లి నగేష్, సిరికొండ రాములు, పొట్ట లక్ష్మణ్, బలిజ సంతోష్ కుమార్ ,సామల వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

## 100 ఇంటి పన్ను వసూలు చేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలో ఇంటి పన్ను 100 శాతాన్ని 31 మార్చ్ 2025 లోపు పూర్తి చేయాలని ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ అన్నారు. మున్సిపల్ లో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లకు, వార్డ్ ఆఫీసర్లకు పలు సూచనలు ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ పలు వార్డులో పర్యటించి ఇంటి పన్ను కట్టని వారికి అవగాహన కల్పించి కట్టిపించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వి. రామకృష్ణ మాట్లాడుతూ సకాలంలో ఇంటి పన్ను , ట్రేడ్ లైసెన్సు, ఎల్ఆర్ఎస్ పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

తంగళ్ళపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో పనిచేసే ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మునిగల రాజు మహిళా శక్తిని కొనియాడారు. సమాజంలో మహిళల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సమీర్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేలా రాజు, మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్, ఎండి హనీఫ్, సుంచుల కిషన్, సిరిసిల్ల దేవదాస్, గడ్డమీది శ్రీనివాస్, మధు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ స్కీం వర్తింపజేసేందుకు కృషి చేస్తా

**పి ఆర్ టి యు టి ఎస్ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టనున్న హెల్త్ స్కీమును ప్రైవేటు ఉపాధ్యాయులకు వర్తింప చేసే విధంగా కృషి చేస్తానని పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు ,జగిత్యాల వచ్చిన సందర్భంగా రామాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ పి ఆర్ టి యు టిఎస్ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో కలిసి పని చేస్తామని వారు అన్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత శాసనమండలిలో ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వడం ఉపాధ్యాయుల అదృష్టమని వారన్నారు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీమ్ రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు, ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి ని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఘనంగా సన్మానించారు అనంతరం వారు మహిళా ఉపాధ్యాయులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసి మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు ప్రధాన కార్యదర్శి చాలా అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుజగిరి జమున శశికళ జయప్రద తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆరోగ్య సంరక్షణనే దేశ సంరక్షణ

**స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సి.పద్మిని కుమార్**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

మహిళలు ఆరోగ్యవంత జీవనాన్ని కొనసాగించే విధంగా సంరక్షించబడినప్పుడే దేశం సురక్షితంగా సంరక్షించబడుతుందని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సి.పద్మిని కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక ఐఎంఏ హాల్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల మరియు జగిత్యాల గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మిని మాట్లాడుతూ దేశంలో క్యాన్సర్ మరణాలు రోజురోజుకు పెరుగుతున్న సందర్భంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు క్యాన్సర్ ముక్త్ భారత్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సర్వైకల్ క్యాన్సర్ వ్యాధి నివారణకు వ్యాక్సిన్ తీసుకోవాలని, దాని ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని పేర్కొన్నారు., 9 సంవత్సరాలు నిండిన నుండి 45 సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునని తెలిపారుఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ మాట్లాడుతూ జగిత్యాల ఐఎంఏ హాల్ లో ప్రతినెల రెండవ శనివారం రోజున సర్వైకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ ను అందించే విధంగా చర్యలు చేపట్టామని జగిత్యాల ప్రజలు దాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ గూడూరి శ్రీలత మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ నివారణకు అందించే వ్యాక్సిన్ పై ప్రతి ఒక్కరు అవగాహన




కలిగి ఉండాలని కోరారు ఈరోజు నిర్వహించిన శిబిరంలో 28 మంది బాలికలు మరియు మహిళలు వ్యాక్సినేషన్ పొంది ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, వైద్య నిపుణురాలు డాక్టర్ గూడూరి శ్రీలత, డాక్టర్ వోడ్నాల రజిత, డాక్టర్ నాగరత్న, డాక్టర్ మోర రోజా, డాక్టర్ సుదక్షణ దేవి, డాక్టర్ స్వరూప మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్విలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణం లోని ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో పనిచేస్తున్న మహిళ అధ్యాపకులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని శాలువాతో సన్మానించారు. మహిళలు లేనిదే మనుగడలేదు అన్ని రంగాలలో నేడు మహిళలు రాణిస్తున్నప్పటికీ ఎక్కడో ఒకచోట వెనుకపాటు తనం కన బడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్వి మరియు రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్ ప్రిన్సిపాల్ గోపు మునీందర్ రెడ్డి కస్తూరి మల్లికార్జున్ మరియు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ సంస్కృతము స్పాట్ వాల్యుయేషన్ ప్రారంభం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల పదో తేదీ నుండి ఇంటర్మీడియట్ మూల్యాంకనము ప్రారంభమవుతుందనీ మూల్యాంకన కేంద్రం క్యాంప్ ఆఫీసర్ , ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి బి నారాయణ శనివారం ప్రకటనలో తెలిపారు. సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ముందుగా సంస్కృతము సబ్జెక్టులో ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర సంస్కృత జవాబు పత్రాల మూల్యాంకనము జిల్లా కేంద్రంలోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గొల్లపల్లి రోడ్డు నందు ప్రారంభమవుతుంది కావున సంస్కృత అధ్యాపకులు ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు తమ యొక్క అపాయింట్మెంట్ ఆర్డర్ కళాశాల నుంచి రిలీవింగ్ ఆర్డర్ బ్యాంక్ అకౌంట్ యొక్క పాస్బుక్ జిరాక్స్ తో రిపోర్ట్ చేయగలరు. కళాశాల లాగిన్ లో అపాయింట్మెంట్ ఆర్డర్ గల ప్రతి అధ్యాపకుడు విధిగా ఈ మూల్యాంకన ప్రక్రియలో భాగస్వాములు కావాలి ఎవరికి కూడా మినహాయింపు లేదు అని పేర్కొన్నారు

# దుండగులను కఠినంగా శిక్షించాలి

**-నిరసన వ్యక్తం చేసిన దళిత సంఘాలు**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నగునూరు గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గుర్తుతెలియని వ్యక్తులు చెప్పుల దండ వేయడాన్ని నిరసిస్తూ కొడిమ్యాల మండల దళిత జేఏసీ, ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపి పాలాభిషేకం చేసి పూల మాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి రక్షణ లేనప్పుడు దళితులకు ఎలా రక్షణ ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాలను, దళితులను రక్షించడంలో పూర్తిగా విఫలమైందని వాపోయారు. వెంటనే దుండగులను కఠినంగా శిక్షించాలని లేని యెడల పెద్ద ఎత్తున అందోళన చేస్తామని హెచ్చరించారు. మాదిగ జేఏసీ చైర్మన్ పర్లపల్లి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బండారి నరేష్, దోమకొండ నర్సయ, సురుగు శ్రీనివాస్, నేరెళ్ల మహేష్, కొత్తూరి స్వామి, ఎలగుర్తి రవీందర్, రామంచ లక్ష్మణ్, పర్లపల్లి ఆనందం, పర్లపల్లి ప్రభుదాస్ దుబ్బాక అరుణ్, రాజ్, రమేష్, పడిగల దేవయ్య, మహంకాళి గంగయ్య, భీమయ్య లింగంపల్లి శంకర్, శంకురాజు, ఎలగుర్తి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారు

**ప్రభాతవార్త ఎలిగేడు**

నేటి మహిళలు ప్రపంచ దేశాల మహిళలతో పోటీపడుతూ అన్ని రంగాల్లో విజయం సాధిస్తున్నారని జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కోచ్ అనూప్ కుమార్ అన్నారు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చెస్ అకాడమీ ఆధ్వర్యంలో మహిళలకు చదరంగం పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు కేక్ కట్ చేసి సంబరాలు చేశారు ఈ కార్యక్రమంలో మాధవి స్వప్న సౌమ్య స్వాతి శ్వేత సుజిత కవిత సృజన్ కుమార్ తాటి పెల్లి సతీష్ బాబు కూతురు అరుణ్ ప్రభుచంద్ర శ్రీనిజ స్వాతి సాహితులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## ఆర్థిక స్వాతంత్రంతోనే మహిళాభివృద్ధి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడే మహిళ అభివృద్ధి సాధ్యపడుతుందని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డా.సాయి సుధ అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో ధరూర్ క్యాంపులో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సాయి సుధ మాట్లాడుతూ జనాభాలో సగభాగమైన మహిళలు విద్యావంతులై ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడ్డప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ సందర్భంగా సేవా భారతి వాల్మీకి ఆవాసం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రం, ఉచిత ట్యూషన్ సెంటర్ల నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాసిడి శ్రీలత,ఐల్నేని శిరీష, నక్క కవిత, ఆవాస కమిటీ సభ్యులు ఎన్నమనేని అశోకరావు, సంపూర్ణ చారి, ఆయిల్నేని వెంకటేశ్వరరావు, బొమ్మెర సత్యనారాయణ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబంలో మహిళల పాత్ర కీలకం

**ఇండియా ఫ్యాకల్టీ సేవకురాలు బండి రుక్మిణి హగ్గాయి**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



కుటుంబంలో మహిళల బాధ్యత కీలకమైందని బండి రుక్మిణి అన్నారు. ఈ మేరకు జగిత్యాల పట్టణ కేంద్రంలో శుభమస్తు గార్డెన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జగిత్యాల రూరల్, అర్బన్, పాస్టర్స్ ఏవెంజర్లిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రుక్మిణి మాట్లాడుతూ... బైబిల్ నుండి పలు విషయాలను క్రైస్తవ మహిళలకు వివరించారు. ఈ స్త్రీల సదస్సుకు సుమారు700 పాల్గొనట్లు మీటింగ్ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సేవకులు సేవకు రాండ్లు, క్రైస్తవ స్త్రీలు పాల్గొన్నారు.

## జగిత్యాల ఆర్టీసీ డిపోలో మహిళా దినోత్సవం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జగిత్యాల ర్ టీ సీ డిపో ఆవరణలో మహిళా ఉద్యోగులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఉత్తమ మహిళ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం మరియు ఆటలపోటీలు నిర్వహించారు విజేతలకు బహుమతులను అంద జేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత ,కవిత సూపర్డెంట్ జగదీశ్వరి ట్రాఫిక్ సూపర్డెంట్ శ్రీనివాస్ భద్రత ఉద్యోగులు మరియు డిపో మహిళా ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొన్నారు



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:





అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ మెట్పల్లి కార్యాలయములో శనివారం యార్డులో పని చేసే చాటా మహిళ కార్మికులను మార్కెట్ కమిటి అధ్యక్షులు కూన గోవర్ధన్ శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. మరియు పాలక వర్గ సభ్యులు అందె భావితా రాణి కూడా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు గోరుమంతుల ప్రవీణ్, సంగు గంగాధర్, మహిళా కార్మికులు, కార్యదర్శి మరియు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది మేనేజర్ వెంకటలక్ష్మి మున్సిపల్ మహిళా ఉద్యోగులకు మరియు పారిశుద్ధ్య మహిళ కార్మికులకు శాల్వలతో సన్మానించి మెమొంట్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఆర్ఐ అక్షయ్ హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ సీనియర్ అసిస్టెంట్ రాజేందర్ జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ సంతోష్ మధులత దిలీప్ రవీందర్ ముజీబ్ నాయక్ మున్సిపల్ స్టాఫ్ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

మెట్ పల్లి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నగునూరు గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానించడాన్ని ఖండిస్తూ నిరసనగా.. ఆత్మకూరు గ్రామ ప్రజలు మాల సంగం ,అంబేద్కర్ నాయకులు శనివారం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన చేపట్టారు. అంబేద్కర్ ను అవమానించిన వారిని పట్టుకుని, కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల సంగం సభ్యులు,గ్రామస్తులు నేరేళ్ల లక్ష్మణ్,నేరేళ్ల శ్రీనివాస్, పసుల సుమన్,చుక్క సాగర్, మేడిచెల్మల రవి,పుర్రె రమేష్, పుర్రె అరుణ్, పుర్రె సాగర్,నేరేళ్ల సృజన్, కార్తీక్, బైర రాజశేఖర్, పాలెపు శ్రీ కృష్ణ, మైస రాజేష్ , పుర్రె నవీన్, పుర్రె నవిచంద్, నేరెళ్ళ శ్రీవిత్ తదితరులు పాలుగొన్నారు.

## కలెక్టర్ సత్యప్రసాద్ నుండి పదవ తరగతి విద్యార్థులకు పంచ సోపానాల ప్రణాళిక లేఖలు

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు త్వరలో వార్షిక పరీక్షలు మొదలు కాబోతున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులకు పంచ సోపాన లేఖలు పంపించినట్టు ఎంఈఓ నాగభూషణం తెలిపారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా చెంపలు వేసుకొని నిరసన తెలిపిన మహిళలు



జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామంల్లోఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలతో కలిసి మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బంధం కోసం బాధ్యత కోసం కుటుంబం కోసం తల్లిగా గృహిణిగా అన్ని రంగాల్లో ఆమె అందించే సేవలు అమూల్యమైనవి వెల కట్టలేనివి అటువంటి మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు భారతీయ సంస్కృతిలో మహిళలకు ఎంతో గొప్ప స్థానం ఒక తల్లిగా ఒక సోదరిగా ఒక భార్యగా ఒక స్నేహితురాలిగా ఎంతో గొప్ప పాత్రను పోషిస్తున్నారు వారి జీవితాన్ని తమ కుటుంబం కోసం సమాజం కోసం అంకితం ఇస్తున్నారు అలాంటి స్త్రీమూర్తులందరికీ గౌరవించేలా మహిళా దినోత్సవం రోజును జరుపుకోవాలి అని మహిళా దినోత్సవం స్ఫూర్తిని ప్రతీరోజు కొనసాగించాలి అని అన్నారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ చేసిన మోసపూరిత హామీలపై మహిళలు చెంపలు వేసుకొని నిరసన తెలియజేశారు ఎన్నికల సమయంలోకాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఇచ్చిన హామీలను ఈ మహిళా దినోత్సవం సందర్భంగా అమలు చేయాలని లేకుంటే మహిళలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి త్వరలోనే చెపుతారు అని అన్నారు గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళల అభ్యున్నతి సంక్షేమం సాధికారతే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సమర్థ కార్యాచరణ తెలంగాణను దేశానికే ఆదర్శంగా

# అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించడం చాలా బాధాకరం

**దోషులపై చట్టపరమైన చర్యలు**

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,**

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

సారంగాపూర్ ప్రభాత వార్త :

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించడం చాలా బాధాకరం. దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు మండలం లో ని నగునూర్ గ్రామంలో గత రెండు రోజుల క్రితం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి గుర్తు తెలియని దుండగులు చెప్పుల దండ వేసి అవమానించగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , దళిత సంఘాలు నేతలతో కలిసి శనివారము నగునూరు గ్రామానికి వెళ్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు... అనంతరం వారు మాట్లాడుతూ....డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గుర్తు తెలియని దుండగులు చెప్పుల దండ వేసి అవమానించడం చాల బాధాకర మన్నారు,ఈ సంఘటన వెనుక ఎంత పెద్ద వారు ఉన్న ఉపేక్షించేది లేదని వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు దళిత సంఘా నాయకులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని,ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారని, ఇతర దేశ ప్రజలు వారి వైపు చూస్తుంటే మన దేశ ప్రజలు మాత్రం ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నారాన్నారు ప్రతి ఒక్కరూ రిజర్వేషన్ ఫలాలు అనుభవిస్తున్నారు అంటే ప్రతి నాయకుడికి ఆయన కల్పించిన రిజర్వేషన్ వల్లనే మేము ఇప్పుడు ఈ స్థాయిలో కొనసాగుతున్నమంటే దానికి అంబేద్కర్ గారు ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే అని అన్నారు ఈ ఈ కార్యక్రమంలో నాయకులు కొండ్రా రామచంద్రా రెడ్డి, నిశాంత్ రెడ్డి,జితేందర్ యాదవ్,ధర రమేష్, రాజిరెడ్డి, అసాది హరీష్, శోభన్,బేర మహేష్, బాస మల్లన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## వేసవి కార్యాచరణ పనులు వేగవంతం

**ఎన్పీడీసీఎల్ ఎస్ఈ షాలియా నాయక్**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



జగిత్యా లజిల్లాలో వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన విద్యుత్ పనులను వేగవంతం చేస్తున్నామని, ఏప్రిల్ నెలాఖరు వరకు వివిధ మండలాల్లో, పట్టణాల్లో నిర్దేశించుకున్న పనులు పూర్తిచేసి లక్ష్యాలు సాధిస్తామని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ శాలియా నాయక్ అన్నారు. మండలం లోని రూరల్ సెక్షన్ పరిధిలో ఆత్మకూరు, మెట్ల చిట్టాపూర్ సబ్ స్టేషన్ లలో అదనపు వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ లు ఎస్ ఈ శుక్రవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సర్క్యూట్ బ్రేకర్ ద్వారా సుమారు 1000 మంది రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయగలమని, గతంలో ఒకే బ్రేకర్ పై రెండు లేక అంతకంటే ఎక్కువ ఫీడర్లు ఉండడం వలన విద్యుత్ సరఫరా లో తీవ్ర అంతరాయాలు జరిగేవన్నారు. ప్రస్తుతం అన్ని సబ్ స్టేషన్లలో ప్రతి ఫీడర్ కు ఒక ప్రత్యేక బ్రేకర్ నిర్మాణం చేస్తున్నామని, రైతులు తమ పంప్ సెట్ లకు విధిగా కెపాసిటర్లు బిగించుకోవాలని డీఈ గంగారం సూచించారు. వేసవి డిమాండ్ రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా, వెల్లుల్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఒకే రోజు మూడు 100 కెవిఎ ట్రాన్స్ ఫార్మర్ లు ప్రారంభించి, గ్రామంలో లో ఓల్టేజ్, ఓవర్ లోడ్ సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యుత్ అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈలు గంగారం, రవీందర్, ఏడీఈ మనోహర్, ఏఈ అజయ్, సిబ్బంది, వీడీసీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లోని మహిళలను పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణరావు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి పాల్గొనగా.. పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు హరిత, ప్రభుత్వ వైద్యశాల సూపరిండెండెంట్ లక్ష్మి సంగీత, ప్రైవేట్ వైద్యురాలు డాక్టర్ త్రివేణి రెడ్డి, ప్రముఖ న్యాయవాది సురక్షలను సన్మానించారు. అలాగే పట్టణానికి చెందిన వివిధ మహిళ సంఘాల అధ్యక్షురాల్లను కూడా సన్మానించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి , వెంకటేష్ ,జాజాల జగన్ రావు, జెట్టి సుజాత ,లక్ష్మి, రాద, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు రైతులపై చిత్తశుద్ధి ఉంటే రాయిని చెరువును సందర్శించాలి

## భాజపా జిల్లా అధ్యక్షులు గోపి

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం 9వ ప్యాకేజీ పనులను పూర్తిచేసే వరకు పోరాటం ఆగదని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు వీర్నపల్లి మండలం ఉమ్మడి మద్దిమల్ల గ్రామంలో శనివారం రోజు 9వ ప్యాకేజీ పనులు పూర్తికాక ఎండిపోయిన రాయిని చెరువును రైతులు, నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాయిని చెరువు ఎండిపోవడంతో ఆయకట్టు యాసంగి పంట పొలాలు పూర్తిగా ఎండిపోతు న్నాయని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కట్టామని గొప్పలు చెప్పుకునే షాడో సీఎంగా పనిచేసిన స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఒక్కసారి ఎండిపోయిన రాయిని చెరువును సందర్శించాలన్నారు. రైతులకు సాగునీరు అందించి దాహార్తి తీర్చేందుకు కాళేశ్వరం ప్రాజెక్టుని కట్టలేదని మా నీళ్లను సిద్దిపేటకు తరలించేందుకే ప్రాజెక్టులు కట్టారని మండి పడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సిరిసిల్ల జిల్లా రైతాంగానికి న్యాయం చేయడానికి ప్రాజెక్టులు కట్ట లేదన్నారు. మల్కపేట రిజర్వాయర్ నుంచి రాయిని చెరువుకు రావలసిన పైప్లైన్ పనులను కంచర్ల అటవీ ప్రాంతంలో ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు. రైతుల మీద చిత్తశుద్ధి ఉంటే గతంలోనే పెండింగ్ పనులను ఎందుకు పూర్తి చేయలేదని అన్నారు రాయిని చెరువు భూములు మీ నాయకులకు సంబంధించినవని పనులను ఆపారా అని ఎమ్మెల్యే కేటీఆర్ కు సవాల్ విసిరారు. రాయిని చెరువు నింపితే మండలం లోని అన్ని గ్రామాల్లో పంట పొలాలు సస్యశ్యామలమవుతాయన్నారు పిసిసి అధ్యక్ష హోదాలో ఎల్లారెడ్డిపేటకు వచ్చిన రేవంత్ రెడ్డి 9వ ప్యాకేజి పనులు పూర్తి చేస్తామన్న ఎన్నికల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం ఐదు నెలలు గడుస్తున్నా పనులు ఎందుకు పూర్తి చేయడం లేదన్నారు. 9వ ప్యాకేజీ పనులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయకపోతే రాబోయే కాలంలో రైతులతో కలిసి భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు లక్పతి నాయక్, ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు బదరి మహేష్, లక్ష్మీరాజం, దాసరి గణేష్, సందేవేని రాజు, లింబాద్రి, వెంకటేష్, శ్రీనివాస్, పిర్యా, భానోత్ రాజు, మోహన్, తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త

## భాజపా జిల్లా అధ్యక్షుడికి ముదిరాజ్ సంఘాల సన్మానం

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో శనివారం రోజు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపిని మండలంలోని రంగంపేట, మద్దిమల్ల గ్రామాల ముదిరాజ్ సంఘాల నాయకులు శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ మండల ముదిరాజ్ కుల సంఘల అభ్యున్నతికి తోడ్పాడుతానని ప్రతి విషయంలో తన సహాయసహకారలు ముదిరాజులకు ఉంటాయని అన్నారు ఇట్టి సన్మాన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్, జిల్లా ముదిరాజ్ సంఘల ఉపాధ్యక్షులు పంబాల దేవరాజు, మల్లయ్య, రవీందర్, సతీష్, బాబు, హన్మాండ్లు, కాశీరం, జాజ్జరి నాగరాజు, ఇరు గ్రామాల ముదిరాజ్ సంఘల సభ్యులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను విమర్శిస్తే మాటకు మాట అంటాం

తంగళ్ళపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ కార్యాలయంలో మండల బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకుల పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మాట్ల మధు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల గుండాగిరికి భయపడే వాళ్ళు లేరు అని అన్నారు. కేటీఆర్ విమర్శిస్తే మాటకు మాట అంటాం అని పేర్కొన్నారు. ప్రొద్దున లేచి ఎవరిని ముంచాలి అనే ఆలోచించే మీరు బిఆర్ఎస్ నేతలను విమర్శించడం సిగ్గుచేటు అని అన్నారు. రెండు సార్లు సర్పంచ్ గా గెలిచినా వార్డు మెంబర్ గానైన గెలిచి చూపించు అని సవాల్ విసిరారు. కేకే మహేందర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టే ముందు కేటీఆర్ ఫోటో చూసి మాట్లాడితే బెటర్ అని సూచించారు. మేం అధికారంలో ఉన్నపుడు మీలాగా చిల్లర పనులు చేయలేదు హుందాగా ఉన్నాం అని అన్నారు. మీ అనుచరులు, పెంపుడు కుక్కలు తాగి ఫోన్ లో బెదిరింపులకు పాల్పడుతే భయపడతామా అని అన్నారు. సాగు నీళ్ళు లేక రైతులు ఇబ్బంది పడుతుంటే మంత్రి, అధికారులతో మాట్లాడి రైతులకు అండగా నిలిచిన వ్యక్తి కేటీఆర్ అని అన్నారు. పోయినా సంవత్సరం రంగనాయక సాగర్ ద్వారా మండలానికి నీళ్లు ఇచ్చింది కేటీఆర్ అని నువ్వే కదా ఒప్పుకుంది అన్నారు. ఓడిపోయాననే అక్కసుతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తి కేకే అని అన్నారు. పార్టీకి సంబంధం లేని ఓ సామాన్య రైతు ను జైల్లో పెట్టించిన సంస్కృతి మీది అని తెలిపారు. కేటీఆర్ ను రారా పోరా అంటే బట్టలు ఇప్పించి కొడుతా అన్నానే తప్ప చెప్పుతో కొడుత అని అనలేదు అన్నారు. చెంచగిరి పనులు చేస్తున్న మిమ్మల్ని చూసి మండల ప్రజలు తిట్టుకుంటు న్నరు అని తెలిపారు. ఈ సమావేశంలో కుర్మా రాజయ్య, సావన పెల్లి పర్శరాములు, సీలివెరి చిరంజీవి, మీసాల కృష్ణ, గుండు ప్రేమ్ కుమార్, కొయ్యడ రమేష్, అమర్ రావ్, బండి జగన్, ఆత్మకూరి చంటి యాదవ్, గుండి మహేష్, గోడిసేలా ఎల్లయ్య, కర్నె బాలయ్య, దొంతినేని చందర్ రావ్, నర్రా సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రావ్. కృష్ణ రెడ్డి, కందుకూరు రామ గౌడ్, తిరుపతి, కడారి నవీన్ రెడ్డి, సత్తిరెడ్డి, నరేష్, పొన్నాలా చక్రపాణి, జీవన్, నరేందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఒగ్గు లింఘం, పర్కపెల్లి తిరుపతి, బిక్షపతి, చెన్నామానేని రాజేశ్వర్ రావ్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు..

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

-మాస్టర్ మైండ్స్ అకాడమిక్ డైరెక్టర్ లావణ్య

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:




సమాజంలో ప్రతి ఒక్క అమ్మాయి ఉన్నత చదువులు చదవడంతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని మాస్టర్ మైండ్స్ స్కూల్స్ అకాడమిక్ డైరెక్టర్ లావణ్య అన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మాస్టర్ మైండ్ స్కూల్ యాజమాన్యం శనివారం మహిళా దినోత్సవ సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని, మహిళ లేకపోతే మానవ మనుగడ లేదన్నారు. నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు ముందు నడవాలన్నారు. చిన్నతనంలోనే అమ్మాయిలు పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్య క్రమాలు, ఆటపాటలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండల కేంద్రముతో పాటు ఆయా గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మహిళలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సమాజములో మహిళల పాత్ర కీలకమని పేర్కొన్నారు. మండలములోని వల్లంపట్ల గ్రామములో గ్రామ పంచాయతీ మహిళా సిబ్బందిని శాలువాతో సత్కరించారు. సమాజములో మహిళలు గౌరవించ బడేలా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని అంగన్ వాడి ఉపాధ్యాయురాలు రేఖ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ అరుణ, మహిళలు పాల్గొన్నారు.

## కెసిఆర్ నగర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

తంగళ్ళపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం లోని కెసిఆర్ నగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జాగృతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న మహిళలను నిర్వాహకులు రోజా నాగేశ్వరరావు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోజా, ఆకుల శ్రీదేవి, మిట్టపల్లి పద్మ, లక్ష్మి, లత, బండి స్వరూప, ఉమారాణి, కేసీఆర్ నగర్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల పరిధిలోని సముద్ర లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. మహిళా శక్తిని కొడియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూజం భూమ రాజం, గ్రామ శాఖ అధ్యక్షులు రామచంద్రం, మాజీ ఎంపీటీసీ పరశురాములు, ఎర్ర కిషన్ గౌడ్ తో పాటు గ్రామ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏటా ఇక్కడి అనాధ వృద్ధాశ్రమంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు నిత్యవసర వస్తువులు అందజేశారు. మా అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లు గారి నర్సా గౌడ్ ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నీ తానై సేవలు అందించడాన్ని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త:

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ శానిటైజర్ సిబ్బందికి సన్మానం చేశారు. రన్నింగ్ పోటీలలో ముందంజలో ఉండి పథకాలు సాధించిన రామానుజమ్మ సన్మానం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తెలంగాణ స్టేట్ లక్ష పైచిలుకు సభ్యత్వాలు చేసి అన్ని రాష్ట్రాల్లో కంటే ముందంజలో సిరిసిల్ల ఉందన్నారు. ప్రతి ఒక్క మహిళకు సమైక్య సంఘాల నుంచి క్యాంటీన్లో, సమైక్య సంఘాల నుండి బస్సులు కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా కూడా మహిళలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం చేస్తుందన్నారు. జిల్లా మహిళా కాంగ్రెస్ తరపున శుభాకాంక్షలు తెలిపారు

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

### మెట్‌పల్లి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:




మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తూ, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మెటుపల్లి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు అన్నారు.పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం లీగర్ లీటరసి క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వరరావు హాజరయి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, భారత దేశ న్యాయస్థానం మహిళలకు ఉద్యోగ, రాజకీయాలలో అన్ని రంగాలలో రిజర్వేషన్ ఇచ్చిందని, దీనిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలకు మన భారత దేశంలో ప్రాధాన్యత ఇస్తారని ,మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని, వివిధ రంగాల ఉద్యోగాలలో పురుషులకంటే మహిళలు ఉద్యోగం సాధించి మంచి గుర్తింపు పొందుతున్నారని, వారికి మరిన్ని ప్రభుత్వ పథకాల ద్వారా ప్రోత్సాహక వ్యాపారాలు ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్నాయని వీటితో మహిళలు మంచి లబ్ధి పొందుతున్నారని అన్నారు.అలాగే మీకు ఏ న్యాయ సలహా కావాలన్నా మా దగ్గరకు వచ్చి మీ సమస్యలు తెలుపాలని, మేము పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం కళాశాల కరెస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు, సామాన్య గృహిణిగా ఉన్న మహిళ పట్ట గొలుసులు తయారు చేసే వ్యాపారము ప్రారంభించి,ప్రస్తుతం ఉన్నత వ్యాపార స్థానం చేరిన గృహిణి లను సీనియర్ మహిళ అడ్వకేట్లను ఘనంగా సన్మానం చేశారు .ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, టి.వేణుగోపాల్ ,మగ్గిడి వెంకట నర్సయ్య,కోటగిరి వెంకటస్వామి, ప్రిన్సిపాల్ సంతోష్ ,తెడ్డు సురక్ష, దయ రాజారామ్, తుల రాజేందర్, ఓజ్జల శ్రీనివాస్ ,గడ్డం శంకర్ రెడ్డి, అలల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సురక్షిత ప్రయాణం.. భద్రత కోసం మై ఆటో ఇజ్ సేఫ్

**-కోరుట్ల పట్టణంలో 350 ఆటోలకి క్యూఆర్ కోడ్‌తో అనుసంధానం**

**-ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పరిమితి లోపు ప్రయాణికులను ఎక్కించుకోవాలి**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

కోరుట్ల, ప్రభాతవార్త:





మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలు, వృద్ధులు, ప్రయాణికుల సురక్షిత ప్రయాణం ,భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో రిక్షాల సర్వీసెస్ వాహన యాజమాన్యం నుండి అవసరమైన డాక్యుమెంట్లు, సమాచారం సేకరించి డిజిటలైజ్ చేసిన తర్వాత క్రోడీకరించిన సమాచారంను మై ఆటో ఇస్ సేఫ్ అప్ క్యూ ఆర్ కోడ్ ను కోరుట్ల పట్టణంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ మహిళలు, వృద్ధులు, ప్రయాణికుల సురక్షిత, భద్రత కొరకు మై ఆటో సేఫ్ కార్యక్రమాన్ని ప్రారంబించడం సంతోషంగా ఉందన్నారు. జగిత్యాల జిల్లాలో 4000 లకు పైగా ఆటోలు ఉన్నాయని ఇప్పటి వరకు 2093 లకు పైగా ఆటోలకు శీలి కోడ్ లను వేయడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో మిగతా ఆటోలో కూడా ఈ యొక్క స్టిక్కరింగ్ వేయడం జరుగుతుందని అన్నారు. ఈ రోజు కోరుట్ల పట్టణంలో సుమారు 350 ఆటో లకు ఆటో ముందు, వెనక, డ్రైవర్ సీట్ వెనకాల ప్రయాణికులకు కనిపించే విధంగా స్టిక్కరింగ్ చేయడం జరిగిందని ప్రయాణికులు ఎవరైనా ఆటోలో ప్రయాణించే ముందు మొదటగా ఆ ఆటోకు "మై ఆటో ఇస్ సేఫ్ " అనే స్టిక్కరింగ్ ఉందా అని గమనించాలన్నారు. ప్రయాణికులకు భద్రత, నమ్మకాన్ని కల్పించాల్సిన అవసరం ఆటో డ్రైవర్లకు ఉందని తెలిపారు."మై ఆటో ఇస్ సేఫ్ " అనే స్టిక్కరింగ్ ద్వారా అనుకోని సంఘటనలు జరిగునప్పుడు తొందరగా గుర్తించవచ్చునని, విలువైన వస్తువులు పోగొట్టుకున్నప్పుడు సులభంగా పట్టుకోవచ్చునని తెలిపారు.క్యూఆర్ కోడ్ ఉండటం వల్ల డ్రైవర్లు క్రమశిక్షణ మరియు బాధ్యతతో ఆటోలు నడుపుతారని చెప్పారు.ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు ఆటో డ్రైవర్ అసభ్యంగా ప్రవర్తించిన, దురుసుగా మాట్లాడిన, మరేయితర సమస్యలు ఎదుర్కొన్న ఆటో డ్రైవర్ సీట్ వెనకాల గల శీలి కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే అట్టి ఆటో డ్రైవర్ కు సంబంధించిన పూర్తి సమాచారం మీ మొబైల్ నందు కనిపిస్తుంది వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్,ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్ వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్తుంది వారు వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందవేయడంతో వెంటనే స్పందించి వాహనం యొక్క లైవ్ లొకేషన్ కి చేరుకుంటారన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ఆటో లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు అని పరిమితిని మించి ఎక్కించుకుంటే చర్యలు తీసుకుంటాం అన్నారు.మద్యం తాగి వాహనాలు నడపడం నేరం అని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు పడితే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు, ఆర్‌టివో శ్రీనివాస్, ఇన్చార్జ్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ,కోరుట్ల సీ.ఐ సురేష్ బాబు, ఎస్. ఐ లు శ్రీకాంత్, శ్యామ్ రాజ్ , నవీన్, రాంచంద్రం పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ఓనర్స్ పాల్గొన్నారు..

# ప్రతీ మహిళ ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

### సింగరేణి సిఅండ్‌ఎండి ఎన్.బలరాం సతీమణి శారద బలరాం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రతి ఒక్క మహిళా ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని తదనుగుణంగా కష్ట పడి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సింగరేణి సిఅండ్‌ఎండి ఎన్.బలరాం సతీమణి శారద బలరాం, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు డి.అనిత లలిత్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి ఆర్జీ 1 ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్‌సిఓఎ క్లబ్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సింగరేణి సిఅండ్‌ఎండి ఎన్.బలరాం సతీమణి శారద బలరాం, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు డి.అనిత లలిత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ప్రతి ఒక్క మహిళా కష్ట పడి ఉన్నత స్థానాలను అధిరోహించాలని, ప్రస్తుతం మహిళలు, పురుషులకు సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరాలని, కలెక్టర్‌లు, ఐపిఎస్, డాక్టర్‌లు, లాయర్‌లుగా ఎదగాలని అన్నారు. ప్రస్తుతం పోలీస్, బ్యాంక్స్, రైల్వే, గౌవర్నమెంట్ ఉద్యోగాలలో పురుషులకు సమానంగా మహిళలు పోటీ పడుతున్నారని అన్నారు. ఇప్పటికే మహిళలలో చైతన్యం వచ్చిందని, మును ముందు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి సెంట్రల్ సెక్రటరీ స్వామి, సిఎంఓఐ ప్రెసిడెంట్ బి.మల్లేశం, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, సీనియర్ పిఓ హన్మంత రావు, శ్రావణ్ కుమార్, సేవా సెక్రటరీ శిరీష చంద్ర శేఖర్, జాయింట్ సెక్రటరీ బీనాసింగ్, సోనాలి బ్యైద్య, లక్ష్మీ శిరీష, కోఆర్డినేటర్లు తిరుపతి, రవి కుమార్ తదితరులున్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసం అంకిత భావంతో పనిచేసిన అందరికి అభినందనలు

**-ఎస్పీ అఖిల్ మహాజన్**

**-ఎస్పీఅఖిల్ మహాజన్‌కు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా పోలీస్ అధికారులు,సిబ్బంది**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పిగా విధులు నిర్వహించిన అఖిల్ మహాజన్ బదిలీ పై ఆదిలాబాద్ జిల్లాకు వెళ్తున్న సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ గిటే మహేష్ బాబాసాహెబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు పరేడ్ లో ఎస్పి పోలీస్ అధికారులు ,సిబ్బంది పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజా శాంతి కోసం రాజీపడకుండా తనతో పాటు అంకితభావంతో సమిష్టిగా కృషి చేసినందుకు పేరు పేరునా హోం గార్డ్ ఆఫీసర్స్ నుండి ఉన్నత అధికారుల వరకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల సమయంలో ఎలాంటి చిన్న అవాంఛనియ సంఘటనలు జరగకుండా, గొడవలు లేకుండా ప్రశాంతవాతావరణం లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా విధులు నిర్వహించిన అందరికీ అభినందనలు తెలిపారు . ప్రజలు సుఖశాంతులతో ఉండేందుకు తన వంతు పూర్తి స్థాయిలో బాధ్యత నిర్వహించానని అన్నారు. గడిచిన రెండు సంవత్సరాలు జిల్లాలో పని చేసే అవకాశం రావడం సంతోషాన్ని ఇచ్చిందని, సమర్థవంతంగా పనిచేసిన మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు పొందుతారని, పోలీస్ అధికారులు సిబ్బంది రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళాలే కుటుంబాలకు అలంభన

## ఆర్థిక అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

**జిల్లా అదనపు కలెక్టర్ బి.యస్ లత**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కుటుంబాలలో మహిళలే ఆర్థిక అభివృద్ధికి కీలక పాత్ర తో పాటు కుటుంబ ఆనం బాణా లో ముఖ్యపాత్ర వహిస్తారని జిల్లా అదనపు కలెక్టర్ బి లతా పేర్కొన్నారు మున్సిపల్ కార్యాలయము లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ బి.యస్ లత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ... కార్యాలయ మహిళా అధికారులను సన్మానించారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళలే కుటుంబాలకు ఆలంభన అని, సామాజిక, ఆర్థిక మరియు అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని, గతములో మహిళలకు అనేక అసమానతలూ ఎదుర్కొన్న స్థాయి నుండి హక్కులు సాధించుకున్నము అని ఆ హక్కులను సరైన విధముగా ఉపయోగించుకోవాలని, నూతనముగా గ్రూప్స్ ద్వారా వార్డు అధికారులుగా ఉద్యోగులు సాధించిన మహిళలను అభినందించారు. ప్రతి మహిళా ఆలోచనలకే పరిమితము కాకుండా ఆచరణలలోకి రావాలి అని, మహిళలు ఉద్యోగ సాధన ధ్యేయంగా కాకుండా మహిళాభివృద్ధి దిశగా ముందుకెళ్లాలని దిశ నిర్దేశం చేశారు. రాణి రుద్రమ దేవి, కవయిత్రి ముల్ల, సావిత్రి భాయి పులే లను అధర్శముగా తీసుకొని మహిళలు ముందుకెళ్లాలని, ఎ పనికి కూడా లింగ బెదము ఉండదని, మహిళలు కూడా ప్రతి ఒక్కటి చేయగలుగుతారని నమ్మకంతో పట్టుదలతో ముందుకెళ్లాలని తెలిపారు. కుటుంటు సామాజిక, ఆర్థిక అన్ని వ్యవహారములలో మహిళలే ఆలంభన అని కొనియాడారు.ఇట్టి కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, టీ.యం.సి రజిత, హెల్త్ అసిస్టెంట్ లత, జే. ఏ. ఓ గణేష్, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

# మహిళలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

## జిల్లా జడ్జి ప్రతిమ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ఉరుకుల పరుగుల జీవితంలో మహిళలు తప్పనిసరిగా వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ అన్నారు. కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ విధులను నిర్వహిస్తూనే తమకంటూ సమయం కేటాయించుకోవాలన్నారు. అంతర్జాతీయ మహిళా




దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో రన్నర్స్, సైకిలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు కిలోమీటర్ల వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1200 మంది మహిళలు, యువతులు చేనేత వస్త్రాలు ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి ప్రతిమ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని మూడు కిలోమీటర్లు నడిచారు. స్టేడియం నుంచి భగత్ సింగ్ చౌరస్తా మీదుగా ప్రతిమ మల్టీప్లెక్స్ వరకు వెళ్లి వరకు తిరిగి స్టేడియానికి వచ్చినవారికి మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, నగరపాలక డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, రన్నర్ సైక్లిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహేష్ పసుల, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ప్రగతితోనే సమాజ అభివృద్ధి

## బాలికలూ ఉన్నత చదువులు చదవాలి

## బాధ్యతలను మర్చిపోవద్దు కలెక్టర్ పమేలా సత్పతి

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కరీంనగర్,ప్రభాతవార్త:

మహిళలు ఉన్నత చదువులు చదివి, ఆర్థిక ప్రగతి సాధిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలు తప్పనిసరిగా చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని.. బాలురతో సమానంగా బాలికలను పెంచి ఉన్నత చదువులు చెప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. చదువుతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు వస్తాయని.. ఎంత కష్టమైనా ఉన్నత చదువులు చదవాలని బాలికలకు సూచించారు. మహిళలు ఏ




రంగంలో ఉన్న బాధ్యతలు మర్చిపోవద్దని.. అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఇంటి పనులు, ఉద్యోగ విధులతో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. ఉన్నత చదువులు, ఆర్థిక స్వేచ్ఛ మహిళల సొంతమైతే సాధికారత సాధ్యమవుతుందన్నారు. సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ ధనలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ప్రవర్తన నేర్పుతున్నామన్నది తల్లిదండ్రుల పై ఆధారపడి ఉంటుందన్నారు. మంచి, చెడు చెప్పి విచక్షణ కల్గిన పిల్లలుగా తీర్చిదిద్దాలన్నారు.రాష్ట్ర చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శోభారాణి మాట్లాడుతూ.. ఎవరు వస్తారని ఎదురు చూడకుండా మనకు మనం ఎదగాలన్నారు. బాలికల హక్కులు, మహిళల కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న చట్టాలను వివరించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి కలెక్టర్ ను వివిధ శాఖల ఉన్నతాధికారులు సన్మానించారు. శ్రీనిధి రుణాల్లో పనితీరు కనబరిచి నందుకు జమ్మికుంట, హుజురాబాద్ పట్టణ సమాఖ్య అధ్యక్షురాళ్లకు సర్టిఫికెట్, మెమెంటో అందించారు. ఈ సందర్భంగా బాలభవన్ చిన్నారులు , వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన కరాటే విన్యా సాలు, యోగ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులను కలెక్టర్ సన్మాని ంచారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి,జిల్లా అదనపు వైద్యాధికారి సుజాత, మెప్మా పిడి వేణుమాధవ్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూప రాణి, సీడీపీఓలు అధికారులు పాల్గొన్నారు.



# రజనీ ఫెర్టిలిటీ సెంటర్ లో లక్కీడ్రా

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక స్త్రీ ఉన్నట్లే, ప్రతి మహిళ శక్తి వెనుక పురుషుడి హస్తం తప్పనిసరి అని ప్రముఖ గాయని మధు ప్రియ అన్నారు. శనివారం కరీంనగర్ లోని రెనీ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో రజని సంతాన సాఫల్య కేంద్రం ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా




హాజరై మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ అని తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రతి ఏట ఒక ప్రత్యేక ఉచిత ఫర్టిలిటీ సేవలు పొందడానికి అర్హులైన 10 మందిని లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసుకొని లక్షల విలువైన ఆధునిక వైద్య సేవలను ఉచితంగా కల్పిస్తున్న రెనీ ఆసుపత్రి చైర్మన్ డా బంగారి స్వామి, డైరెక్టర్ డా రజనీ ప్రియదర్శిని దంపతులను ప్రశంసించారు. అమ్మ గొప్పతనాన్ని ఆవిష్కరించిన ఉచిత సంతాన సాఫల్య వైద్య సేవలు కోసం 348 మందిలో లక్కీడిప్ ద్వారా 10 మందిని ఎంపిక చేసారు. డా రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ వారి అత్తమ్మ పేరిట ప్రతి ఏట 20 లక్షల విలువైన సంతాన సాఫల్య ఉచిత సేవలు అందించడం చాలా సంతృప్తిని ఇచ్చిందన్నారు. డా బంగారి స్వామి మాట్లాడుతూ చిన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేర్చిన సమాజానికి ఎంతో రుణపడి ఉన్నామని తెలిపారు.తమ ఆసుపత్రి ద్వారా ఏడాదికి 50 లక్షలకు పైగా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మధుప్రియను ఆసుపత్రి యాజమాన్యం ఘనంగా సత్కరించారు. డా కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి సమన్వయకర్తగా నిర్వహించిన ఈ సమావేశంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా రవీంద్రారెడ్డి చారి, డీన్ డా.మునీష్ , గుండె వైద్య నిపుణులు డా.దినకర్ తాటిమట్ల , జనరల్ ఫిజీషియన్ దా.నిఖిల్ లక్ష్మణ్, డా .అతీష్ రెడ్డి, నాన్ క్లినికల్ డైరెక్టర్ మేకల అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

మహిళలు అభివృద్ధికి పునాది అని,కుటుంబ సంక్షేమానికి నిర్వచనమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో విద్యా సంస్థల వారి ఆధ్వర్యంలో స్ఫూర్తిదాయకంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా ఆయన హాజరై మాట్లాడారు.మహిళలు కుటుంబ పాలనతో పాటు పలు కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించి సమాజంలో ఉన్నత స్థితిలో కొనసాగుతున్నారని తెలుపారు. కుటుంబ వ్యవహారాలకు ఎటువంటి విఘాతం కల్గించకుండా సుఖవంతమైన జీవితాన్ని కల్పించేటువంటి శక్తి మహిళలు కలిగి ఉంటారని కొనియాడుతూ ప్రతి మగవారి విజయంలో స్త్రీ పాత్ర విశిష్టమైనదని చెప్పారు. మహిళలు లేని లోకాన్ని ఊహించలేమని అన్నారు. వారి లోటును ఎవరు కూడా పూడ్చలేరని తెలుపుతూ లోకానికి బీజం వేసేటువంటి వారు మహిళలని తెలియజేశారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు వారి వారి కార్యకలాపాలలో నిమగ్నమైనప్పటికి మహిళలు వారి ప్రేమఆప్యాయతలను ఎటువంటి భేదభావాలు లేకుండా చూపెడుతారన్నారు. నేడు పురుషులకు సమానంగా మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడమే కాకుండా పైచేయి సాధిస్తున్నారని కొనియాడారు. మహిళలు కేవలం వంటగదికే పరిమితం కాకుండా నేడు సమాజంలో ఉన్నత లక్ష్యాలను చేదిస్తూ అత్యుత్తమంగా సమాజంలో విజయాలకు పర్యాయపదంగా మారుతున్నారని చెప్పారు. మహిళలు వారు కుటుంబాలను పోషించడమే కాకుండా సమాజంలో ఇతరులకు నైతిక విలువల పట్ల అవగాహన కల్పించి వాటిని పాటించే విధంగా ప్రోత్సాహన్ని అందించాలని చెప్పారు. నేడు అనేక సందర్భాలలో మహిళలు అగ్రభాగాన నిలుస్తున్నారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.మహిళలు అన్ని రంగాలలో ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి దేశ అభివృద్ధికి పాటు పడాలని సూచిస్తూ భావితరాన్ని సరియైన మార్గంలో పయనించేందుకు చేయూతనందించాలని సూచించారు. వేడుకలలో భాగంగా పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. బాల్యం గుర్తుకువచ్చేలా పలు వినోదభరితమైన క్రీడా పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి.

తిమ్మాపూర్,వార్త :

ఇటీవల జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహన్ని అవమాన పరిచిన దుండగులను కఠినంగా శిక్షించాలని నేడు ఎల్ఎండి



పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కొన్ని వర్గాలకే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా అత్యున్నత భారత రాజ్యాంగాన్ని నిర్మించడం జరిగిందన్నారు. అలాంటి మహనీయుని విగ్రహాన్ని అవమానపరిచిన దుండగులను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని... ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం అయితే అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు అలువాల సంపత్,మండల కార్యదర్శి తాటిపెల్లి సంపత్, అలువాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరన...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని శ్రీ సీతారామ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల (జాతర) పోస్టర్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బండారిపల్లి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, మార్క నర్సయ్య, నేదునూరి ఎల్లయ్య, కాసర్ల సమ్మయ్య, రొడ్డ సాగర్, డైరెక్టర్లు గాజుల అంజయ్య, బి.శ్రీనివాస్, కె.లక్ష్మిరాజం, ఆలయ కార్యనిర్వాహక అధికారి నాగుల అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఎనిమిది మంది పేకాట రాయుళ్ల పట్టివేత

## నగదుతో బాటు అయిదు వాహనాల సీజ్

## ఎస్సై బండి రాజేష్

చిగురుమామిడి, ప్రభాత వా

చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామ శివారులో శనివారం రోజున సాయంత్రం సమయంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పోలీసులు అక్కడికి వెళ్లి చూడగా ఎనిమిది మంది వ్యక్తులు పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి నగదు రూపాయలు 11,700లతో బాటు అయిదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. వీరు విలేకరుల తో మాట్లాడుతూ పేకాట ఆడుతూ పట్టుబడిన వారిలో కూన తిరుపతి గాగిరెడ్డిపల్లి, పెసరి శ్రీను సుందరగిరి, గంగిపల్లి శ్రీధర్ సుందరగిరి, కూన సురేష్ గాగిరెడ్డిపల్లి, దైవాల అనిల్ గాగిరెడ్డిపల్లి, ఎనగందుల నరేష్ సుందరగిరి, బొల్లి రాజయ్య సుందరగిరి, సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి గాగిరెడ్డిపల్లి లు ఉండగా, టీ ఎస్ 02ఎఫ్ డి 6179 టీ ఎస్ 02ఈఎఫ్ 6467, టీ ఎస్ 13ఈబి 1351, టీ ఎస్ 02ఈఆర్ 9878 టీ ఎస్ 02ఈయూ 2398 నెంబర్లు గల అయిదు ద్విచక్ర వాహనాలు కూడా స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కమలాపూర్ మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మండలంలోని కన్నూరు గ్రామంలో మండల ప్రత్యేక అధికారి, మండల పంచాయతీ అధికారి సిహెచ్ రవి అధ్యక్షతన మహిళా గ్రామసభ నిర్వహించారు. శంభునిపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్



హాజరైనారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, ఎంపిడివో బాబు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి, స్వయం ప్రతిపత్తి కలిగి ఉండే విధంగా చూసుకోవాలని, విద్యా, వైద్యము, ఉద్యోగం లాంటి పలు రంగాలలో మహిళలు పురుషులకంటే ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. రాబోయే చట్టసభలకు జరిగే ఎన్నికలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలవుతున్నందుకు మహిళా సమాజం చాలా సంతోషపడాలని తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి ని, మహిళా సమాఖ్య నాయకులను శాలువాలతో సన్మానించారు. ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులతో, మహిళా ఉద్యోగుల సమక్షంలో కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కన్నూరు లో జరిగిన మహిళా గ్రామసభ సమావేశం యందు మహిళా దినోత్సవ ప్రత్యేకతను ఎంపీఓ రవి వివరించారు. ఈ సందర్భంగా లైన్ డిపార్ట్మెంట్ లోని ఆశా వర్కర్లు అంగన్ వాడీ టీచర్లు, వివో అధ్యక్షులకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులు, సాహిత్ రెడ్డి, సాంబరాజు, ప్రోగ్రాం కన్సల్టెంట్ రాజేంద్ర, మాజీ సర్పంచ్ బొల్లం రాజిరెడ్డి, మహిళా సంఘం నాయకులు, గ్రామంలోని మహిళలు, అంగన్‌వాడీ ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సస్టైనబుల్ అగ్రికల్చర్ ద్వారా మహిళల సాధికారత

కమలాపూర్, ప్రభాత వార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీరాములపల్లి గ్రామ రైతు సంఘం వద్ద మహిళా రైతులు, కార్మికుల కోసం ఒక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం డబ్ల్యుడబ్ల్యుఎఫ్ నవ క్రాంతి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, బిసిఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులకు కూరగాయల, విత్తనాలు, పిపి కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీఐ ప్రాజెక్టు పియు రిసోర్స్‌పర్సన్ క్షేత్ర సిబ్బంది కంచం అనిల్ మాట్లాడుతూ పత్తి పంటలో మహిళలకు కూలీల జీవనోపాదులు గురించి వివరించారు. అన్ని రంగాలలో మహిళల భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యత, గుర్తింపు అవసరం గురించి వివరించారు. వ్యవసాయ పనులతో పాటు ఇతర జీవనోపాధిపై దృష్టి సారించే మహిళా రైతుల ప్రాముఖ్యతను ఆయన వివరించి చెప్పారు. రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను మాత్రమే వాడాలని సూచించారు. రసాయన పురుగు మందులు వాడకం వల్ల కలిగే నష్టాలు, వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఈ సమావేశంలో రావుల రాకేష్, సతీష్, మహిళ రైతులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో ముందుకెళ్తున్న మహిళలు

### -- ఏసిపి శ్రీనివాస్ జీ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

నేటి సమాజంలో పురుషులతో పాటు మహిళలు కూడా అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నారని, వారి ప్రతిభ లోకానికి తెలియజేస్తున్నారని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ అన్నారు. శనివారం హుజురాబాద్ కేసి క్యాంపులోని ఏసిపి కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏఎస్ఐ కమల కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఆయన హుజురాబాద్ సబ్ డివిజన్



పరిధిలోని పలువురు మహిళా పోలీసులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా ప్రతి రంగంలో ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువుంటారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రతి మనిషి జీవితం ఒక తల్లి గర్భం నుంచే మొదలవుతుందని, స్త్రీ అనేక పాత్రల్లో తన జీవితాన్ని కొనసాగిస్తుందని అన్నారు. కఠినమైన పోలీస్ ఉద్యోగంలో కూడా మహిళలు చాలా బాగా రాణిస్తున్నారని అన్నారు. మహిళ రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలు చేసిందని, వారికి అన్యాయం జరిగితే మహిళా చట్టాలను ఉపయోగించుకోవాలని అన్నారు. అంతర్జాతీయ పోటీలలో కూడా మహిళలు తమ సత్తా చాటుతూ భారతదేశానికి ఎన్నో పథకాలు తీసుకువచ్చి దేశ గౌరవాన్ని మరింత పెంచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, జమ్మికుంట సిఐ వరంగంటి రవి, రూరల్ సిఐ కిషోర్, సబ్ డివిజన్ పరిధిలోని మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

-- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం హుజురాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల్లో ఉన్నత స్థానం పొందిన ఉద్యోగులను, రాజకీయ నాయకురాళ్లను, మహిళా కార్మికురాళ్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. హుజురాబాద్ పట్టణంలోని హుజురాబాద్ క్లబ్ లో బాలవికాస ఆధ్వర్యంలో, సిఎస్ఐ చర్చి లో పాస్టర్ ఆధ్వర్యంలో, హుజురాబాద్ కోర్టులో న్యాయమూర్తుల ఆధ్వర్యంలో, టూఫ్రా ఆధ్వర్యంలో, మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో, బాలికల పాఠశాలలో, డిగ్రీ కళాశాలలో మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని, మహిళలు తల్లిగా, చెల్లిగా, భార్యగా, అనేక బాధ్యతలు నిర్వహిస్తూ సమాజాన్ని ముందుకు తీసుకువెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కిరణ్ కుమార్, అలేఖ్య, స్వాతి, పద్మ, సాయి శ్రీ, కమిషనర్ సమ్మయ్య, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, మాజీ కౌన్సిలర్లు రమాదేవి, లావణ్య, హెచ్ఎం తిరుమల, ప్రిన్సిపాల్ ఇందిరా దేవి, స్వరూప రాణి, ఝాన్సీ, ఆసియా, ఖాజాబీ, చందుపట్ల జనార్ధన్, జగదీశ్వర్, సొల్లు సునీత, యేముల పుష్పలత, వర్దినేని రవీందర్ రావు, అనురాధ, జ్యోతి రాణి, పులుగు లతా రెడ్డి, సొల్లు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం గంగారం గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో శనివారం గ్రామ ప్రత్యేక అధికారి సయ్యద్ నిజామోద్దిన్ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఉపాధి హామీ, ఐకేపీ, అంగన్‌వాడీ లలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులను ఎంపిడిఓ మెరుగు శ్రీధర్, డిప్యూటీ తహశీల్దార్ నిజామొద్దీన్, ఎంపిఓ సురేందర్, ఎస్‌బిఎం కో ఆర్డినేటర్ రమేష్, సూపరిండెంట్ శ్రీధర్ గౌడ్, కార్యదర్శి కిషన్ లు మహిళల విశిష్టత వివరించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## హుజురాబాద్ కోర్టులో మెగా లోక్ అదాలత్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ కోర్టు ఆవరణలో శనివారం మెగా లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ జడ్జీ పి.బి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతం అయితే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని, మహిళలే సమాజాభివృద్ధికి, దేశాభివృద్ధి కి దోహదపడుతుందని అన్నారు. దేశంలో అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్ లు జి. స్వాతి, పద్మ, సాయి శ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, ఏజీపీ గుర్రం శ్రీనివాస్, సిఐ లు తిరుమల్ గౌడ్, వి. రవి, బార్ అసోసియేషన్ కార్యదర్శి మట్టెల తిరుపతి, లోక్ అదాలత్ సభ్యులు వై. అరుణ్ కుమార్, కోర్టు సిబ్బంది, కోర్టు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి..

### జెడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను హుజురాబాద్‌తో పాటు జమ్మికుంటలో కూడా ఏర్పాటు చేయాలని జెడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వద్దూరి శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ దూరవిద్య ద్వారా విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు హుజురాబాద్‌కు వెళ్లి పరీక్షలు రాయడానికి తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారని, జమ్మికుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలను జమ్మికుంటలో ఏర్పాటు చేసినట్లయితే మండలానికి పరిసర ప్రాంతాలైన వావిలాల, చిట్యాల, పరకాల, ముత్తారం, కల్వ శ్రీరాంపూర్, మొగుళ్లపల్లి వంటి ఇతర ప్రాంతాల నుండి జమ్మికుంటలో ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ సెంటర్‌లో అడ్మిషన్లు పొంది ఉన్నారని, వీరందరూ హుజురాబాద్ వెళ్లి చంటి పిల్లల తల్లులు, అంగవైకల్యం, ,వయసు పైబడిన వారు పరీక్ష కేంద్రాలలో పరీక్షలు రాయడానికి దూరం ఎక్కువ ఉందని, వాటిని దృష్టిలో పెట్టుకుని, వీరందరిని జిల్లా విద్యశాఖ అధికారి, జిల్లా ఓపెన్ పాఠశాల విద్యాశాఖ అధికారి, జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వెంటనే స్పందించి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి దూరవిద్య విద్యార్థులను ఆదుకోవాలని వాసు వద్దూరి రిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు జెడిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అవోపా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) జమ్మికుంట మండల శాఖ నూతన కార్యవర్గ ప్రమాణీ స్వీకార కార్యక్రమం జమ్మికుంటలో ఆర్యవైశ్య సంఘ భవనంలో శనివారం అధ్యక్షులు ఆకినపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆవోపా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయితు ఈశ్వర్ ప్రసాద్ జమ్మికుంట మండల ఆవోపా ప్రధాన కార్యదర్శి కొండ్లె నగేష్, ఆర్థిక కార్యదర్శి మంచాల రాంబాబు, అవనపు ప్రధాన కార్యదర్శి రావికంటి పవన్ కుమార్, ఉపాధ్యక్షులు గందె ప్రవీణ్ కుమార్, బచ్చు శివకుమార్, పలువురు కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం నిర్వహించారు. మండల ఆవోపా ఉపాధ్యక్షులుగా ఎల్లారి కృష్ణమూర్తి, ఆకినపల్లి కాశి విశ్వనాథం, గందె ప్రవీణ్, బచ్చు శివకుమార్, బీరవెల్లి వేణుమాధవ్, నూతనంగా ప్రమాణం స్వీకారం చేసారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శిగా తాడిశెట్టి సురేష్, యాంసాని రమేష్, చందా శివకుమార్, యాద శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చంద్రశేఖర్, యాద చంద్రశేఖర్‌లు ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జోన్ ట్రెజరర్ బచ్చు రమేష్, జిల్లా ఆవోపా బాధ్యులు అయిత సుధాకర్, రాష్ట్ర మాజీ బాధ్యులు రావికంటి సురేందర్, ఆవోపా తక్షణ పూర్వ అధ్యక్షులు కె అరవి నరసయ్య, సీనియర్ బాధ్యులు దేవా రామనాథం, ఆవోపా జిల్లా బాధ్యులు బాదం రమేష్‌బాబు, సురేష్, దేవునూరి సాంబయ్య, మండల మహిళా విభాగం ప్రతినిధి రావికంటి పద్మ, లెంకలపల్లి శరత్‌కుమార్, లీగల్ అడ్వైజర్ రావికంటి మధు, మీడియా కన్వీనర్ భూపతి సంతోష్, నూక సురేష్‌లతో పాటు పలువురు అవోపా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువ

## పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభినందనీయం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉంటుందని, వారు ఏదైనా సాధించగలరని డిసిపి అడ్మిన్ సి.రాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కమీషనరేట్ పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, మహిళా అధికారులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం మహిళా సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా డిసిపి అడ్మిన్ సి.రాజు మాట్లాడుతూ స్త్రీ లేకపోతే సృష్టి లేదని, ప్రతి స్త్రీని గౌరవించాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని, దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలు పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, కమీషనరేట్ పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్‌లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. గృహ హింస, వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతోపాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా



అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, సంపత్, ఆర్ఎస్ఐలు ప్రవీణ్, వెంకట్, వివిధ విభాగాల మహిళ కానిస్టేబుళ్లు, హోంగార్డ్స్ పాల్గొన్నారు.

# మహిళలను గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారు

సుల్తానాబాద్ ప్రభాతవా

మహిళలను గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారని సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సుల్తానాబాద్ ఎస్సై సిహెచ్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పట్టణానికి చెందిన యువ యోగ క్రీడాకారిణి జాపతి ఆమని, యోగా క్రీడలో ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ దాదాపు ఐదు రాష్ట్రాలలో గోవా, పంజాబ్, కేరళ, నేపాల్, తెలంగాణ లో గోల్డ్ మెడల్ సాధించినందుకు గాను, అల్లం భాగ్యలక్ష్మి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సామాజిక సేవకురాల ను , సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న మహిళా పోలీసులకు శాలువాలతో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ బంధం కోసం ,బాధ్యత కోసం , కుటుంబ కోసం, తల్లిగా గృహిణిగా ఒక స్త్రీ అందించే సేవ చాలా అమూల్యమైనదని వాటికి వెలకట్టలేమని అటువంటి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలని తెలిపినారు. స్త్రీలు వారి జీవితాన్ని తమ కుటుంబం కోసం



సమాజం కోసం అంకితం చేస్తున్నారని, అలాంటి స్త్రీమూర్తులను అందరికీ గౌరవించేలా మహిళా దినోత్సవం రోజును జరుపుకోవాలని మహిళా దినోత్సవం స్ఫూర్తిని ప్రతిరోజు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రామిక మహిళల సమస్యలపై పోరాటాలు ఉధృతం

గోదావరిఖని, ప్రభాతవార్త.

మహిళా దినోత్సవ స్ఫూర్తితో శ్రామిక మహిళల సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తామని శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ జి.జ్యోతి, సిఐటియు జిల్లా సెక్రటరీ ముత్యం రావు అన్నారు. శనివవారం సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం సందర్భంగా గోదావరిఖనిలోని వంక బెండు దగ్గరి నుండి చౌరస్తా శ్రామిక భవనం వరకు అన్ని రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక మహిళలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా సెక్రటరీ ముత్యం రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 సంవత్సరాల క్రితం మహిళా కార్మికులపై జరుగుతున్న దోపిడీ, ఓటు హక్కు కావాలని డిమాండ్స్ పై చేసిన పోరాటాల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆవిర్భవించిందని అన్నారు. నేడు దేశంలో శ్రామిక మహిళలపై దారుణమైన శ్రమ దోపిడీ జరుగుతుందని, లింగ వివక్ష కొనసాగుతుందని అన్నారు. మహిళలపై ఇంటా బయట హింస పెరుగుతుందని, వీటిని అరికట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మున్సిపల్ గ్రామ పంచాయతీ రంగాల్లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు 26వేల కనీస వేతనాలు, చట్టబద్ధ సౌకర్యాలు, పని భద్రత లేదని అన్నారు. పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కరువైందని, లైంగిక దాడులు పెరిగాయని, ప్రతి 15 నిమిషాలకోసారి ఒక అత్యాచారం నమోదు



కావడం ఆందోళన కలిగిస్తున్నదని అన్నారు. మహిళలను ఒక ఓటు బ్యాంకుగా పార్టీలు భావించి హామీలు ఇస్తున్నారు తప్ప మహిళా సాధికారత దిశగా చిత్తశుద్ధితో పని చేయడం లేదని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో శ్రామిక మహిళల సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని సభలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎల్‌యు రాష్ట్ర మహిళా కన్వీనర్ చందాల శైలజ, నాగమణి, పోచమ్మ, రాజేశ్వరి, శ్యామల, సమతా, నాయకులు ఉపేందర్, సంతోష్ తదితరులున్నారు.

# కమిటీల పేరుతో కాలయాపన చేయటం సరైంది కాదు

గోదావరిఖని, ప్రభాతవార్త.

స్ట్రక్చర్ సమావేశంలో సింగరేణి యజమాన్యం, గుర్తింపు సంఘానికి జరిగిన చర్చలలో యాజమాన్యం చెప్పిన వాదనలో ఏ మాత్రం సమంజసంగా లేదని, కార్మికుల సమస్యల పరిష్కారానికి కమిటీల పేరుతో కాలయాపన చేయటం సరైన పద్ధతి కాదని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జిడికె 2, 2ఎ, ఓసిపి 5లలో ఉద్యోగులను శనివారం ఆయన కలిసి మాట్లాడారు. పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ 91 కోట్లు సింగరేణి యాజమాన్యంపై భారం పడుతుందని చెప్పిన యజమాన్యం, దాదాపు 35 వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిల వసూళ్లలో సంస్థ కేవలం వడ్డీ రూపంలో నష్టపోతున్న దానితో పోలిస్తే ఏమాత్రం సమంజసంగా లేదని స్పష్టం చేశారు. ఒక్క పైసా ఆర్థిక భారం పడని మారుపేర్ల మార్పు, విజిలెన్స్ పేరుతో పెండిరగ్ పడ్డ అంశాలు పరిష్కారానికి గత ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ గాని, అలాగే ఐదు జాతీయ కార్మిక సంఘాలతోపాటు గత గుర్తింపు సంఘం చేసుకున్న ఒప్పందం గాని, యజమాన్యం ఇప్పటి వరకు అమలు చేయకుండా మరల అదే సమస్యపై గుర్తింపు సంఘంతో కమిటీ వేయడం ఆంతర్యం, ఆలస్యం చేయటం కాదా అని ప్రశ్నించారు. సొంత ఇంటి పథకంపై సిఐటియు సుదీర్ఘకాలంగా పోరాటం చేయడం ఫలితంగా, కోల్ ఇండియాలో కూడా సొంత ఇంటి పథకంపై ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత సింగరేణిలో ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని త్వరితగతిన పరిష్కారం చేయటానికి పూనుకోవాలని డిమాండ్ చేశారు. మిగతా అంశాలు కూడా స్పష్టంగా పేర్కొనక పోవటంపై సిఐటియు పక్షాన అసంతృప్తిని వ్యక్తం చేశారు. గెలిచిన సంఘం సరైన వైఖరితో స్పష్టత లేకపోవడం వల్ల కార్మికులకు అన్యాయం జరిగిందని, ఇక్కనైనా కమిటీలతో కాలయాపన చేయకుండా వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మెండె శ్రీనివాస్, తోట నరహరి రావు, ఆసరి మహేష్, సిహెచ్.వేణుగోపాల్ రెడ్డి, పి.శ్రీనివాస రావు, దాసరి సురేష్, ఎ.శంకర్, పి.సమ్మయ్య, వి.రామన్న, టి.శ్రీనివాస్, జనార్ధన్ రెడ్డి, బొంకూరి సురేష్, సంపత్, రాజు, బి.చంద్రయ్య, పులి ఈశ్వర్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

సుల్తానాబాద్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని నగునుర్ గ్రామం లో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానం పరిచారని, అట్టి దోషులను వెంటనే గుర్తించి శిక్షించాలని పట్టణం లోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో నిరసన తెలిపి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాల వేశారు. నేరస్తులను ప్రభుత్వం వెంటనే పట్టుకొని చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని సుల్తానాబాద్ సి ఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరెపల్లి రాకేష్, ఆరెపల్లి సరేష్, దళిత సంఘం నాయకులు తాండ్ర అంజన్న, ఎలగందుల నాంపల్లి, ప్రధాన కార్యదర్శి చిలుముల ప్రదీప్, న్యాతారి మోహన్, ఆరెపల్లి కిషోర్ ,ఆరెపల్లి ప్రశాంత్, చిలుముల ప్రణయ్ సాయి, న్యాతరి దాస్, ఉదయ్, ఎనగందుల సాయ్, పెద్ద సంఖ్యలో దళిత సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసులకు ఘన సన్మానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులకు శనివారం ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోదావరిఖని ఎసిపి మడత రమేష్ హాజరై మహిళా పోలీసులు ఎస్ఐలు సోనియా, ఓబులమ్మ, కానిస్టేబుల్స్ జ్యోతి, వెంకట లక్ష్మి, ప్రవళిక, రచన, కృష్ణవేణిలకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఎసిపి మడత రమేష్ మాట్లాడుతూ మహిళా మాతృమూర్తులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు ఇంద్రసేనా రెడ్డి, రవీందర్, ఎస్ఐలు రమేష్, భూమేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ సంజయ్ నగర్‌లో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలచే కేక్ కట్ చేయించి సంబురాలను జరిపారు. అనంతరం ఆలయ ఫౌండేషన్ నాయకులు తీట్ల రమేష్ బాబు, లంక సురేష్ మున్సిపల్ స్వీపర్స్, లత, మణెమ్మ, బుదమ్మా, శంకరమ్మలకు సన్మానం చేశారు. రామగుండం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళలు గడ్డం లక్ష్మి, చంద్రగిరి లత, గడ్డం బుచ్చమ్మ, లంక లచ్చమ్మ, దూడపాక అమృతమ్మ, మల్లక్క, గంగరపు కవిత, గడ్డం దీప్తి, సోమిడి మానస, బస్తీ పెద్దలు లంక రాయమల్లు, సమ్మయ్య, అంకూస్, ఆలయ ఫౌండేషన్ సభ్యులు లంక నరేష్, గడ్డం రమేష్, సుకుమార్, వెంకటేష్, మనోహర్, బొడ్డు రవి తదితరులున్నారు.

## శ్రీవాణి లో మహిళా దినోత్సవం

సుల్తానాబాద్ ప్రభాతవార్త

స్థానిక శ్రీవాణి జూనియర్ , డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి ప్రథమ బహుమతి , ద్వితీయ, బహుమతులు అందించారు. కళాశాల సెక్రటరి, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు వారి లక్ష్యాలను సాధించాలన్నారు.

# మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి

## మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత

*గంగాధర.. ప్రభాత వార్త*

..గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకను కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఏఎంసీ చైర్మన్ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక శక్తిగా ఎదగాలని గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తుందని. మహిళా సంఘాలు అంటే స్వయం ఉపాధి కాదని పది మందికి ఉపాధిని కల్పించే శక్తిగా ఎదగడం కోసం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళను మహాలక్ష్మీగా గౌరవిస్తూ మహాలక్ష్మి



పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్ అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్య కరుణాకర్, సముద్రల కవిత, అమడగోని భారతి, పుల్ల శ్వేత, శ్రీ లత మరియు మహిళలు పాల్గొన్నారు.

## మహిళ పోలీసులకు సన్మానం



*చొప్పదండి ప్రభాతవార్త,*

మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మహిళా పోలీసులను ఘనంగా సన్మానించి వారు సమాజానికి అందిస్తున్న సేవలను కొనియాడారు ఈ మేరకు ఎస్సై గొల్లపల్లి అనూష తో పాటు పలువురు మహిళ పోలీస్ సిబ్బందిని వారు సన్మానించారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ ము సందర్భంగా వారి సేవలను గుర్తించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దసాని రంగన్న, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, నల్లాల అఖిల్, గుండేటి విజయ్, గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ..ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..

*చొప్పదండి ప్రభాతవార్త,*



చొప్పదండి పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూపాశ్యాం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి మిషన్ 2025 పథకాన్ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆవిష్కరించమన్నారు. ఈ సందర్భంగా పలు రంగాలలో విశిష్ట సేవలు అందించిన మహిళలను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఎస్సై గొల్లపల్లి అనూషఐకేపీ ఏపీఎం నార్మధ , డాక్టర్ ప్రీతీ మెహ్మా ఆర్ పిలు, మండల సంఖ్య సభ్యులు అధ్యక్షులు, ఆశలు, అంగన్వాడీ టీచర్స్ వివిధ సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు 3

## కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం

*గంగాధర.. ప్రభాత వార్త*



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ ఏన్. పద్మ. ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా ఎంపిక అయ్నిన దుకు జిల్లా కలెక్టర్ పమెలా సత్పతి శాలువా తో సత్కరించారు. మరియు గ్రామం లో ని నాయకులు ప్రజలు అభినదించారు

## పారిశుద్ధ కార్మికుల సేవలు ప్రశంసనీయం



*చొప్పదండి ప్రభాతవార్త,*

పారిశుద్ధ కార్మికుల సేవలు ప్రశంసనీయమని మున్సిపల్ కమిషనర్ నాగరాజు అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ మహిళ కార్మికులను ఆయన ఘనంగా సన్మానించి మాట్లాడారు మహిళలు సమాజానికి అందిస్తున్న సేవలు హర్షనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ జూనియర్ సహాయకులు అన్నం అంజయ్య ఎస్ రాజయ్య వార్డు అధికారులు సిహెచ్ మధుసూదన్ సుధాకర్ సాగర్ మధు తదితరులు పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

*చొప్పదండి ప్రభాతవార్త,*



మహిళలు అన్ని రంగాలలో రాణించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎస్సై గొల్లపల్లి అనూష సూచించారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని హోలీ షాలోమ్ చర్చి వ్యవస్థాపక అధ్యక్షులు గుండేటి ఆజ్ఞస్ వయోల శాంతి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొని మాట్లాడారు ప్రతి మహిళ నేటి ఆధునిక సాంకేతిక కాలంలో రాణించాలని సూచించారు చంద్రమండలానికి సైతం మహిళలు వెళ్లి సత్తా చాటారని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు

## లోక్ అదాలత్ తో డబ్బు, సమయం ఆదా.....
## . సీనియర్ సివిల్ జడ్జి సురేష్....

*. కోదాడ, మార్చి 8, ప్రభాతవార్త:*

పంతాలు పట్టింపులతో కక్షిదారులు డబ్బు సమయాన్ని వృధా చేసుకోవద్దని రాజీమార్గమే రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జీ భవ్య అన్నారు. శనివారం కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో జాతీయ లోక్ అదాలత్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. కక్షిదారులు ఏళ్ల తరబడి కోర్టులు చుట్టూ తిరిగి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని న్యాయశాఖ లోక్ అదాలత్ ఏర్పాటు చేస్తుందన్నారు. పంతాలకు పోతే గెలిచేది ఒక్కరే అని రాజీ పడితే ఇద్దరు గెలుస్తారని, కక్షిదారులు కేసులను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కే మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, ధనలక్ష్మి హేమలత రమాదేవి రజని బాదేదుర్గ, శిల్పా సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు పాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, ఉయ్యాల నరసయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు




*చొప్పదండి ప్రభాతవార్త*

పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు రుగ్మతలను గుర్తించి మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఎల్ స్వాతి వైస్ ప్రిన్సిపల్ పద్మజ జూనియర్ లెక్చరర్ రత్న రాణి హెచ్ ఎస్ స్వాతిఎం ఎల్ హెచ్ పి సమత ఆసుపత్రి సిహెచ్ఓ వెంకటస్వామి సూపర్వైజర్ శ్రీదేవి స్టాఫ్ నర్స్ స్వాతి ఆశా వర్కర్ పద్మ తదితరులు పాల్గొన్నారు

## గీర్వాణి లో మహిళా దినోత్సవ వేడుకలు



*చొప్పదండి ప్రభాతవా ర్త*

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగాపాఠశాల చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలు అందుకుంటారని ఎక్కడ స్త్రీలు గౌరవించబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైనా ఫలించవని, ప్రతి సంవత్సరం ఏదో ఒక ఇతివృత్తంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారని, పురుషులకంటే మహిళలు తామేమి తక్కువ కాదని అన్ని రంగాల్లో ముందుండాలని, సమాజంలో వారికి మంచి గుర్తింపు ఇవ్వాలని మహిళల గురించి చాటి చెప్పారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత కు, ఉపాధ్యాయులందరు ఘనంగా శాలువాతో సన్మానం చేశారుఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు సిరిపురం శ్రీనివాస్ ఉపాధ్యాయులు సుమలత ,సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, సంజన అనూష, వనజ, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై

*చొప్పదండి ప్రభాతవార్త,*



పట్టణంలోని ప్రధాన రహదారి మార్గంలో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఎస్సై గొల్లపల్లి అనూషప్రారంభించారు. ఎస్సై కి యూత్ సభ్యులు పూల బొకేతో స్వాగతం పలికి శుభాకాంక్ష లు తెలిపారు . కొంతమంది మిత్రులు కలిసి గత 5 సంవత్సరాలుగా ఇలాంటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని, నిత్యం పరిసర గ్రామాల నుంచి చొప్పదండి పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ రోజు దాత కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు సహకారంతో 300 మందికి మజ్జిగ పంపిణీచేయడం చేశారు ఈ కార్యక్రమంలో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మహేశుని మల్లేశం, జిట్టా కుమార్, మహమ్మద్ చాంద్ పాషా, ఎలిగేటి చంద్రశేఖర్, చిట్యాల శ్రీకాంత్, గంగు రాజు, పొన్నం శ్రీనివాస్, రిషి, మహమ్మద్ సిద్దిక్ అలీ, మహబూబ్ ఖాన్, పాల్గొన్నారు.

వేములవాడ వార్త

# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

**డీసీసీ ఉపాధ్యక్షుడు సంగ స్వామి యాదవ్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శనివారం వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజ్ పల్లిలో పారిశుధ్య కార్మికులను, అంగన్వాడీ టీచర్లను, అయాలను, ఆశా కార్యకర్తలను, మహిళా సంఘాల ఆర్.పీలను కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు సంగ స్వామి యాదవ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే దేశంతో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అందుకే రాష్ట్రంలోని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతోనే సీఎం రేవంత్ రెడ్డి మహిళామణుల పేరుమీద అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్టు గుర్తు చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు గానూ స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయిస్తూ మహిళల స్వయం ఉపాధికి సీఎం బాటలు వేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొన్నాల మోహన్, లింగంపల్లి కిరణ్, రేగుల రాజేశం, స్తంబంపల్లి తిరుపతి, తంపుల అంజి, అవధూత తిరుపతి, వనపర్తి జగన్ లతో పాటు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళలు మరింత చైతన్యవంతం కావాలి

**- బిజెపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ**

**- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

కొనరావుపేట, ప్రభాతవార్త.

మహిళలు మరింత చైతన్యవంతం కావాలని, పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని మాజీ జడ్పిటిసి, బిజెపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కొనరావుపేట మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ హాజరై ఆశా వర్కర్లకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగంలో మహిళలు ముందుండాలని, దేశ భవిష్యత్ మహిళల చేతుల్లో ఉందని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఢిల్లీ సిఎం రేఖ గుప్తా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్‌కర్ బాలాజీ, ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, నాయకులు తీగల జయ కిషన్, జింక వెంకటి, తీగల రవీందర్, జితేందర్, వేల్పుల తిరుపతి, గ్యార శేఖర్, పాక మహేష్, బాయిని నర్సయ్య, సురేష్ రావు, శ్రీనివాస్,



విజయ్, తిరుపతి, శంకర్, రాజు, జిన్నా, రమేష్, బాల్రాజు, తాళ్లపల్లి విజయ్, రాజేష్, కాదర్ల వికాస్ రాజు, సుదగోని సాయికృష్ణ, వేణు, అనీష్ తదితరులున్నారు.

# ఈ నెల 16న ప్రవేశ పరీక్ష

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఈ నెల 16న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఇఎంఆర్ఎస్) 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉంటుందని స్కూల్ మరిమడ్ల ప్రిన్సిపల్ రామ్ సూరత్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఎల్లారెడ్డిపేట పరీక్ష కేంద్రంలో పరీక్ష వ్రాయాల్సి ఉంటుందని, ఈ నెల 7 నుంచి హాల్ టికెట్లను తప్పనిసరిగా సంబంధిత వెబ్ సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టిజిఇఎంఆర్ఎస్. సిజిజి.జిఓవి.ఇన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఎండపల్లి,ప్రభాతవార్త:

మండలంలోని రాజారాంపల్లి అక్షర పాఠశాలలో, శనివారం ఎల్ ఐసి, ఎండిఆర్ టి,సిఎంఎస్ గెలాక్సీ క్లబ్ మెంబర్ రావి కంటి సత్యం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఇన్చార్జ్ ఉపాధ్యాయురాలు మంగ,లత, జ్యోతి,రీనా మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ లేనిదే ప్రపంచం లేదని,,రాబోయే తరానికి ఎల్ఐసి సేవలు ఎంతో ఉపయోగంగా ఉంటాయని, ప్రతి ఒక్కరికి జీవిత బీమా ఉంటే దీమా గా ఉండొచ్చని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు

# పద్మజ సుజుకి జగిత్యాల షోరూమ్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి మరియు పద్మజ సుజుకి జగిత్యాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం. శని వారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మజ సుజుకి బైక్ షోరూమ్ లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వంశీ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, నిదిబి పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేసి తగు జాగ్రత్తలు అవగాహన వివరించారు. ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పద్మజ సుజుకి (వరుణ్ గ్రూప్)తెలిపారు.. ఈ కార్యక్రమంలో పద్మజ సుజుకి జి. ఎం .ప్రవీణ్ కుమార్ స్. ఎం. సురేష్ పద్మజ సుజుకి సిబ్బంది మరియు కస్టమర్లు పాల్గొన్నారు

# సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాల లో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:




జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాల లో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సఖి అడ్మిన్ లావణ్య చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ భూమేష్ షీ టీం కానిస్టేబుల్ సౌజన్య కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీలత చైల్డ్ లైన్ 1098 టీం రజిత విచ్చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అతిథులు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి అని దేశంలో అత్యున్నత పదవి అయినా భారత రాష్ట్రపతి ద్రౌపది మూర్ము ఫైనల్స్ మినిస్టర్ నిర్మల సీతారాం వారిని స్ఫూర్తిదాయకంగా తీసుకొని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళలు ఆర్థిక రాజకీయ సామాజిక అన్ని రంగాల్లో ముందుంటూ వంటిల్లు కే పరిమితం కాకుండా ఈ దేశ భవిష్యత్తుకై పాటుపడాలన్నారు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి అతిథులచే బహుమతిలు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో యువజన వాలంటరీ మారం గణేష్ చైల్డ్ మ్యారేజ్ టీమ్ మెంబర్స్ లత లహరి శ్యామల రాహుల్ కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పొలాస ఇండస్ట్రియల్ ఏరియాలో విద్యుత్ అంతరాయం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాస 11 కె వి ఎక్స్ప్రెస్ ఫీడర్ లో ఆదివారం రోజున చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం ఉన్నందువలన ఉదయం 08.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పొలాస ఇండస్ట్రియల్ ఫీడర్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును కావున వినియోగదారులు సహకరించగలరు అని బి సుందర్ ఎ ఎ ఈ కోరారు

# మార్గదర్శి విద్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని కొలనూర్ గ్రామంలో గల మార్గదర్శి ఆవాస విద్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీలకు పాఠశాల కరస్పాండెంట్ చిరంజీవి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీలకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసుల సేవలు అభినందనీయం

కొనరావుపేట, ప్రభాతవార్త.




ఒక వైపు కుటుంబంలోని అందరి బాధ్యతను చూసుకుంటేనే మహిళా పోలీసులుగా ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. కొనరావుపేట పోలీస్ స్టేషన్‌లో వమిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ సంధ్యారాణి పోలీస్ స్టేషన్ సిబ్బంది శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

చందుర్తి మార్చి 8 ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను చందుర్తి మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామ సభలు నిర్వహించి మహిళా ఉద్యోగులను సన్మానించారు, మండలంలో అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించారు, అంగన్వాడి కేంద్రాల్లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి తల్లులను సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో ప్రదీప్, ఉపాధి హామీ ఏపీవో రాజయ్య పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి ఉపాధ్యాయులు, మహిళా సంఘ సి ఏ లు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది,ఆశ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంలో రోడ్ల మరమ్మత్తులకు రూ.25 కోట్లు మంజూరు

మంథని ప్రభాతవార్త:



మంథని నియోజకవర్గంలోని 10 మండలాలకు సి ఆర్ ఆర్, ఎస్సీ కాంపోనెంట్ కింద వివిధ గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి కొరకు రూ.25 లక్షలు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేశారు. దీనిలో భాగంగా మంథని పట్టణానికి రూ.25 లక్షలు, మంథని మండలానికి రూ. 202.50 లక్షలు, ముత్తారం మండలానికీ రూ. 97.50 లక్షలు, రామగిరి మండలానికి రూ.80 లక్షలు, కమాన్పూర్ మండలానికి రూ. 40 లక్షలు, పాలకుర్తి మండలానికి రూ. 17.50 లక్షలు, కాటారం మండలానికీ రూ. 190 లక్షలు, మహాముత్తారం మండలానికీ రూ.140 లక్షలు, మహాదేవపూర్ మండలానికి రూ.105 లక్షలు, మలహర్ మండలానికి రూ.72 లక్షలు, పలిమేల మండలానికి రూ. 30 లక్షలు మంజూరయ్యా యి. ఇదిలా ఉండగా మారుమూల ప్రాంతాలైన మాహాదేవ్ పూర్ ప్రాంతంలో నూతన ఫైర్ స్టేషన్ ను 18 మంది ప్రభుత్వ ఉద్యోగులతో ప్రభుత్వం నుండి ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి ప్రతిపాదన మేరకు మారుమూల ప్రాంతాలైన కాటారం, మహాముత్తారం, పలిమెల, మలహర్రావు, మాహాదేవ్ పూర్ ప్రాంతాలలో ఫైర్ స్టేషన్ దగ్గర ప్రాంతంలో లేకపోవడం వల్ల ఇక్కడి ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే నూతన ఫైర్ స్టేషన్ ను జి వో 16 ద్వారా ప్రభుత్వం నుండి మంజూరు చేయించారు. నూతన ఫైర్ స్టేషన్ లో 18 మంది ప్రభుత్వ ఉద్యోగులతో స్టేషన్ ఫైర్ ఆఫీసర్, రెండు లీడింగ్ ఫైర్ మాన్, ముగ్గురు డ్రైవర్స్, 10 ఫైర్ మెంట్స్, ఒక జూనియర్ అసిస్టెంట్, ఒక స్వీపర్ తో మాహాదేవ్ పూర్ కేంద్రంగా ఫైర్ స్టేషన్ మంజూరు కావడం జరిగింది కాగా ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయడంపై ఐదు మండలాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తాం

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళ సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవంను పురస్కరించుకొని మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ మహిళా సాధికారత ఆర్థిక స్వాలంబన కోసం పెద్ద పీట వేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు మహిళా హక్కులను మహిళా చట్టాలను రక్షించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. మహిళా సాధికారత అంటే మహిళా దినోత్సవం రోజున మహిళలను సన్మానించడం కాదని, మహిళా హక్కులను కాపాడి మహిళలకు పని కల్పించి వారి ఆర్థిక స్థితిగతులు మార్చి ఆర్థికంగా ఎదిగేలా కృషి చేయడమే మహిళా సాధికారత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని మహిళా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బావు రవి, మహిళలు పాల్గొన్నారు.

# మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సమావేశం విజయవంతం

మంథనిరూరల్ప్రభాతవార్త:




మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సమావేశం శనివారం మంథనిలో జరిగింది. సమావేశానికి డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. సమావేశంలో డివిజన్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ కమిటీతో పాటు కమాన్ పూర్, ముత్తారం, రామగిరి, మంథని పాత్రికేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ నాలుగు మండలాల సభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రెస్ క్లబ్ విధి విధానాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ రాజకీయాలకు, కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సమస్యలను వార్తలుగా మలిచి ప్రజల కోణం నుంచి అందిస్తుందని అన్నారు. అలాగే పాత్రికేయుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తుం దని అన్నారు. పాత్రికే యులపై అక్రమ కేసులు నమోదు చేస్తే వాటిని ఎత్తి వేసే వరకు న్యాయపోరాటం చేస్తుందని అన్నారు. పాత్రికేయులు విధి నిర్వహణలో ప్రమాదాలకు గురైతే వారికి, వారి కుటుంబాలకు ప్రెస్ క్లబ్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పాత్రికేయ మిత్రులు నాణ్యమైన ఆలోచన త్మకమైన విశ్లేషణా త్మకమైన పరిశోధనాత్మకమైన వార్తలు అభిమానాన్ని చూరగొ నాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ కమిటీ ఉపాధ్య క్షులు జబ్బర్ ఖాన్, బొల్లవరం విజయనంద రావు, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్, సహాయ కార్య దర్శి లు మాదరబోయిన కిషన్, మాటేటి కుమార్, కోశాది. కారి గడిపల్లి అజయ్ కార్యవర్గ సభ్యులతో పాటు నాలుగు మండలాలకు చెందిన సుమారు 40 మంది సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ దాడుల వ్యతిరేక కమిటీ చైర్మన్‌గా పెండ్యాల రామ్ కుమార్

మంథని ప్రభాతవార్త:









ప్రెస్ క్లబ్ దాడుల వ్యతిరేక కమిటీ చైర్మన్ గా సీనియర్ పాత్రికేయులు పెండ్యాల రామ్ కుమార్, డైరెక్టర్లుగా కంది కృష్ణా రెడ్డి, బాసాని సాగర్, కేసారపు రవిలను నియమించడం జరిగింది. శనివారం మంథని పట్ట ణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ప్రెస్ క్లబ్ దాడుల వ్యతిరేక కమిటీని ఎంపిక చేశారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ అధ్యక్షత వహించగా ఉపాధ్యక్షులు బర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు, కోశాధికారి తగరం రాజు లు పాల్గొన్నారు.

# మహిళలే సమాజానికి ఆధారం

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మహిళలు సమాజానికి ఆధారమని ఖానాపూర్ గ్రామ యువ నాయకులు పుట్ట సుధాకర్ పేర్కొన్నారు. శనివారం మంథని మండలంలోని ఖానాపూర్ గ్రామ అంగన్వాడి కేంద్రంలో పుట్ట సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అంగన్వాడి టీచర్ అమ్మకుంటి లక్ష్మి, ఏఎన్ఎం స్వప్న, ఆశా కార్యకర్త జంజర్ల రాజేశ్వరి, పోస్ట్ విమెన్ రజిత, అంగన్వాడి ఆయా పుట్ట రజిత, మధ్యాహ్నం భోజనం కార్మికురాలు తోట ఓదమ్మ, పాఠశాల సిబ్బంది పుష్పలతలను ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. అనంతరం పుట్ట సుధాకర్ మాట్లాడుతూ మహిళ లేనిదే మనుగడ లేదని, మహిళలే సమాజానికి ఆధారమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మంథని వార్త



# గోదావరి అర్బన్ బ్యాంకులో మహిళా దినోత్సవ వేడుకలు

మంథనిరూరల్ ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా శనివారం మంథని పట్టణంలోని గోదావరి అర్బన్ బ్యాంకులో మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంథని జడ్జి స్వాతి గౌడ్ ని సన్మానించారు ఉమెన్స్ డే మెమెంటోస్ ను అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా మేనేజర్ రమేష్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గోదావరి అర్బన్ బ్యాంకులో డిపాజిట్లపై 0.50 శాతం ఇతర బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ ఉంటుందని తెలిపారు ఈ అవకాశాన్ని మహిళలు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది శంకర్, గణేష్, శిరీష, లాయర్ లత, ఏపిఎం పద్మ, ఉపాధ్యాయురాలు స్రవంతి, మహిళ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్న మహిళలు

- ముత్తారం ఎంపిడిఓ సురేష్
- ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని ముత్తారం ఎంపిడిఓ సురేష్ అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు పలు ఆటల పోటీలను నిర్వహించగా, ఆ పోటీలను ప్రారంభించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు మరింత చైతన్యవంతం అవుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగంలో మరింత ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్‌తోపాటు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ మోహన్ శర్మ

మంథని ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్, జేఏసి పెన్షనర్స్ కార్యవర్గ సభ్యులు అవధానుల మోహన్ శర్మ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమికి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులే కారణమని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న బకాయిలను, 317 జీఓ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**ధర్మారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో**

**ధర్మారం ప్రభాతవార్త:**



ధర్మారం మండలం ధర్మపురిలో శనివారం రోజున ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి, ఆధ్వర్యంలో ధర్మారం గ్రామపంచాయతీ మహిళ పరిశుద్ధ కార్మి కులను ఘనంగా సన్మానించి వారికి చీరలు పంపిణీ చేసి వాళ్ళ పనితీరును కొనియాడి వారి కష్టాలను సుఖాలను అడిగి తెలుసుకుని వారిని ఘనంగా సన్మానించి వాళ్ళ పని తీరును కొనియా డారు, మరియు ధర్మారం కి చెందిన గృహిణి బీరెల్లి సంధ్యారాణి, అనే మహిళకి ప్రపంచ మహిళా దినోత్సవ సంద ర్భంగా కుట్టు మిషన్ పంపిణీ చేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ శెట్టి,లయన్ జిల్లా జోనల్ చైర్మన్ కామని శ్రీనివాస్, మరియు లయన్ జిల్లా కోఆర్డినేటర్ సామా ఎల్లారెడ్డి,లయన్ కార్యదర్శి ఎండి ముజాహిద్, సెక్రెటరీ కట్ట రమేష్ మరియు లయన్ ఇప్ప మల్లేశం లయన్ క్లబ్ సభ్యులు చింతపండు నర్సింగం, విట్ట రవి,మరియు అక్కనపల్లి చంద్రయ్య ఈగం ప్రసాద్, మరియు పంచాయతీ కార్యదర్శి రవికుమార్, పంచాయతీ కరోబార్ దేవి కిరణ్, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్‌ను అవమాన పరిచినందుకు దళిత సంఘ నాయకులు నిరసన

**ఎండపల్లి,ప్రభాతవార్త:**

మండలంలోని రాజారాంపల్లి జగిత్యాల వెళ్లే కూడలి వద్ద దళిత సంఘ నాయకులు చుంచు మల్లేష్ ఆధ్వర్యంలో ఇటీవల జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని నగునూరు గ్రామంలో మహనీయులు రాజ్యాంగ నిర్మాత. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గుర్తు తెలియని దుండగులు,పాద రక్షలు మాల వేసి,అవమానించే విధంగా చర్యలకు పాల్పడినందుకు, నిరసన తెలియజేస్తూ. దళిత సంఘ నాయకులు ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా పాల్పడిన దుండగులను ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో.దళిత సంఘాల నాయకులు పడిదేం వెంకటేష్ .గాధం భాస్కర్. లింగంపల్లి లక్ష్మణ్. బోయిని సతీష్. మంతెన సంజీవ్. సురేష్. శ్రీను.అరికిళ్ల మహేందర్. చొప్పదండి రాములు మంతెన రాజు. దుర్గం కృష్ణ పాల్గొన్నారు



## ఘనంగా గిరీష్ కుమార్ సంఘీ జన్మదిన వేడుకలు

**ఎండపల్లి,ప్రభాతవార్త:**



మండలంలోని అంబారిపేట గ్రామంలో తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో మాజీ రాజ్యసభ సభ్యులు,వార్తా దినపత్రిక సీఎండి గిరీష్ కుమార్ సంఘీ జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి, స్వీట్లు పంచి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ,అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని, ఉపాధి హామీ కూలి పనులకు వెళ్లి వస్తున్న మహిళలకు చల్లని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మహిళలని ఎల్లవేళలా గౌరవించుకోవాలని, అన్ని రంగాల్లో విజయ అవకాశాల కొరకు ప్రోత్సహించాలని, మహిళలు లేనిది ప్రపంచం లేదని వారు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో మహిళ మణులు,అలాగే అల్లంల రాజయ్య ,ఎనగంటి దుబ్బయ్య,ఆరెల్లి రాహుల్ , జాడి బాపు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**గొల్లపల్లి ప్రభాతవార్త:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గొల్ల పల్లి మండలంలోని పలు గ్రామాలలో మహిళలు మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపు కున్నారు. మండలంలోని వెనుగు మట్ల గ్రామంలో మహిళలు, గృహీ ణులు మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు పంపిణీ చేశారు మహిళా దినోత్సవ విశిష్టత గురించి మహిళలకు వివరించారు.అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు సగభాగమని చెప్పడం తప్ప కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణలో అన్ని రంగాలలో మహిళలకు అవకాశాలు కల్పించటం లేదని మహిళలకు అవకాశాలు కల్పించినప్పుడు కుటుంబాన్ని చక్కదిద్దినట్టే అన్ని రంగాల్లో అభివృద్ధిని చేసి చూపుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటపల్లి రమ్య, బత్తిని లక్ష్మి,వాసం అరుణ,కవిత, బైరి శోభ,అల్లె అనసూర్య,పిల్లమారపు సరోజన,లహరి,లాస్య,మంచే రజిత,వాసం లత, మేఘన తదితరులు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ధర్మారం ప్రభాతవార్త:**



ధర్మారం మండలం ధర్మపురి వాసవి క్లబ్ అధ్యక్షుడు మల్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు, అనంతరము మహిళలకు శాలువాతో సన్మానించారు, అనంతరం మానసిక దివ్యాంగులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మల్యాల శ్రీనివాస్, సెక్రటరీ గద్దం శ్రీనివాస్,ట్రెజరీ గుంత సతీష్, పాల్గొన్నారు.

## శారద మహిళా మండలికి సౌండ్ సిస్టం బహుకరణ

**ధర్మపురి ప్రభాతవార్త:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ధర్మపురి కి చెందిన శారద మహిళా మండలి సభ్యులకు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో సౌండ్ సిస్టాన్ని శనివారం కాంగ్రెస్ నాయకులు బహూకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ శారద మహిళా మండలి పక్షాన ఏవైనా కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి సౌండ్ సిస్టం ఉపయోగపడుతుందని భావించి లక్ష్మణ్ కుమార్ కు సూచించడంతో , వెంటనే కొనుగోలు చేయించి పంపారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సంతోషి, సుముఖ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 41 మందికి కంటి శస్త్ర చికిత్సలు

**ధర్మపురి ప్రభాతవార్త:**




ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలైన 41 మందికి కరీంనగర్ లోని రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించారు.ఈనెల 6 న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘం భవనంలో 200 మందికి ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించగా నిర్వహించగా, వారిలో 71 మందికి శస్త్ర చికిత్స అవసరం ఉండగా అదే రోజు కరీంనగర్ లోని రేకుర్తి ఆసుపత్రికి తరలించారు. వారిలో 41 మందికి శస్త్ర చికిత్సలు పూర్తికాగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో వారిని ధర్మపురికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ నిర్వాహకులను స్థానికులు అభినందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు రాపర్తి నరసయ్య, జక్కు రవీందర్, డా. ఇందారపు రామకృష్ణ, సర్దారావు, సాయిని సత్యనారాయణ, గోపతి వెంకన్న, మంతెన శ్రీనివాస్, అప్పాల రాజలింగు, పప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి కళ్యాణం దేవాలయంలోనే నిర్వహించాలి

**ధర్మపురి-ప్రభాత వార్త:**



ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కళ్యాణం దేవాలయంలోని శేషప్ప కళావేదిక మీదనే నిర్వహించాలని బిఆర్ఎస్ నాయ కులు డిమాండ్ చేస్తూ శనివారం దేవాలయ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణం బ్రాహ్మణ సంఘం పక్కన గల స్థలంలో నిర్వహించడానికి అధికారులు ఏర్పాటు చేస్తున్నారని, అట్టి స్థలం ఇంతకాలం డంపింగ్ యార్డ్ కోసం ఉపయోగించారని కావున అట్టి స్థలంలో నిర్వహించకూడదని పేర్కొన్నారు. ఒకవేళ దేవస్థానం దేవాలయం బయట నిర్వహించాలనుకుంటే అట్టి స్థలాన్ని కొనుగోలు చేయాలని, పరిపూర్ణంగా ఏర్పాట్లు చేసిన తర్వాతనే నిర్వహిస్తే బాగుం టుందని అన్నారు. స్వామివారి కళ్యాణం సమయంలో వర్షం పడితే కార్యక్ర మానికి అంతరాయం జరుగుతుందని, అధికారులు ఇతరుల ఒత్తిడికి గురి కాకుండా కళ్యాణోత్సవ స్థలాన్ని యధావిధిగా దేవాలయంలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం దేవస్థానం అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అయ్యోరి రాజేష్, సంగి శేఖర్, బండారి అశోక్, అయ్యోరి వేణుగోపాల్, అనంతుల లక్ష్మణ్ ,సుధాకర్, జెట్టి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారికతోనే సమాజ అభివృద్ధి

**-జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





మహిళ సాధికారికతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీస్ సిబ్బందికి ఎస్పి గారు ఘనంగా సన్మానించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సంధర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ.... మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, జిల్లా పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస మరియు వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బీమ్ రావు ,డిఎస్పి లు రఘు చంధర్ ,రాములు, మహిళా ఎస్.లు గీత, సుప్రియ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, జిల్లా పరిధిలోని వివిధ విభాగాల మహిళ కానిస్టేబుల్లు, హోం గార్డ్స్ పాల్గొన్నారు.

# ధర్మపురి క్షేత్రంలో రేపు బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

ధర్మపురి ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలు ఈ నెల10న ఆదివారం ప్రారంభం కానున్నాయి. ఈనెల 10 న ప్రారంభమై, 22 వరకు నిర్వహించనుండగా భక్తులు అధిక సంఖ్యలో వస్తారని భావించి దేవాలయంలో అందుకు తగిన విధంగా అధికారులు ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాలలో కార్యక్రమాల వివరాలు. ఈ నెల 10 ఆదివారం దేవాలయంలో కలశ స్థాపన, వరాహతర్థం, పుట్ట బంగారం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ నెల 11న సోమవారం సాయంత్రం 6 గం.కు గోధూళి ముహూర్తాన స్వామివార్ల కళ్యాణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తారుఈ నెల 12 న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్ల ఊరేగింపు సేవ, ఈ నెల 13 న శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల ఊరేగింపు సేవ, ఈనెల 14న స్థానిక బ్రహ్మ పుష్కరిణి ( కోనేరు)లో శ్రీ యోగా నరసింహ స్వామి వారి తెప్పోత్సవం , డోలోత్సవం,. ఈ నెల 15 శనివారం శ్రీ కొత్త నరసింహ స్వామివారి తెప్పోత్సవం, డోలోత్సవం. ఈ నెల 16 న ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తెప్పోత్సవం, డోలోత్సవం. ఈ నెల 17 సోమవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఉత్తర దిగ్యాత్ర. ఈ నెల 18 మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దక్షిణ, ఉత్తర దిగ్యాత్రలు. ఈనెల 19న బుధవారం ముఖ్వరు స్వాముల రథోత్సవం. ఈనెల 20 గురువారం రాత్రి వేళలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పుష్పయాగం, శ్రీ యోగా నరసింహస్వామి వారి ఏకాంతోత్సవం .ఈనెల 21న శుక్రవారం రాత్రి వేళలో శ్రీ ఉగ్ర నరసింహ స్వామి వారి పుష్పయాగం, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఏకాంతోత్సవం . ఈనెల 22న శనివారం ముగింపు రోజు శ్రీ ఉగ్ర నరసింహ స్వామి వారి ఏకాంత ఉత్సవం. ఇట్టి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు, వివిధ శాఖల అధికారులు హాజరవుతారని దేవస్థానం ఈవో శ్రీనివాస్ తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈవో కోరారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి కృషి

**-ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ స్కీం వర్తింపజేసేందుకు కృషి చేస్తా**

**-టీచర్స్ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టనున్న హెల్త్ స్కీమును ప్రైవేటు ఉపాధ్యాయులకు వర్తింప చేసే విధంగా కృషి చేస్తానని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శనివారం శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీ గా గెలిచిన మొదటిసారి జగిత్యాలకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని విద్యానగర్ రామాలయంలో, ఉపాధ్యాయులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించగా పూజారులు గోత్రనామాధులతో అర్చన చేసి ఆశీర్వధించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ పీఆర్టియు టిఎస్ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో కలిసి పని చేస్తుందన్నారు. డాక్టర్ అంబేద్కర్ శాసన మండలిలో ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వడం ఉపాధ్యాయుల అదృష్టమని పేర్కొ న్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీమ్ రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని శ్రీపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డిని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఘనంగా సన్మానించారు. మహిళా ఉపాధ్యాయులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసి మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి చాలా అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు వుజగిరి జమున, శశికళ, జయప్రద తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గిటే మహేష్ బాబాసాహెబ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గిటే మహేష్ బాబాసాహెబ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా నియమించబడిన గిటే మహేష్ బాబాసాహెబ్ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సామాన్యుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని అన్నారు. శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పావని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

## మెగా లోక్ అదాలత్ ద్వారా కేసులకు సత్వర పరిష్కారం

**- జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



మెగా లోక్ అదాలత్ ల ద్వారా కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి అన్నారు. జాతీయ న్యాయసేవా సాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో మెగా లోక్అదాలత్ జరిగింది. అందులో భాగంగా వేములవాడ కోర్టులో మెగా లోక్ అదాలత్ ద్వారా..... కేసులను పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ ద్వారా పరిష్కారానికి అవకాశం ఉన్న కేసులను ఈ అదాలత్ లో పరిష్కరించుకోవాలని సూచించారు. అదాలత్ తీర్పునకు అప్పీల్ ఉండదని అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం రాజీయే రాజమార్గమని అన్నారు. కోర్టులో ఘనంగా మహిళా దినోత్సవం మహిళా దినోత్సవం సందర్భంగా వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయిని మహిళా న్యాయవాదులు కోర్టు సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జి మహిళా న్యాయవాదులను కోర్టు మహిళా సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ఏజీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్, పుప్పాల భాను కృష్ణ, ఏపీపి విక్రాంత్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నాగుల తిరుమల్ గౌడ్ ,విద్యాసాగర్ రావు, రేగుల దేవేందర్ ,పోత్తురు అనిల్ కుమార్, గోపికృష్ణ, కటకం జనార్ధన్ ,పెంట రాజు, గొంటి శంకర్ ,నక్క దివాకర్, గుజ్జ మనోహర్ ,బొడ్డు గంగరాజు ,గుండా రవి ,నాగుల సంపత్ కుమార్ ,బీమా మహేష్, గడ్డం సత్యనారాయణరెడ్డి ,గోగిఖరి శ్రీనివాస్, బొజ్జ నరేష్ , నర్సింగరావు ,మహేష్, అనిల్ ,మల్లేష్ ,జనార్ధన్ ,శ్రీకాంత్ ,ఆదిత్య, నాగేంద్రబాబు ,మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ, సుజాత ,పద్మ ,సరితా ,పావని ,నయమా నాసారి ,మమత, తదితరులున్నారు న్యాయవాదులు మహిళా న్యాయవాదులు ఉన్నారు.

## కృతజ్ఞతలు తెలిపిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల

గోదావరిఖని, ప్రభాతవార్త.

హైదరాబాద్ హిమాయత్ నగర్లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం సత్యనారాయణ రెడ్డి భవన్లో సింగరేణి గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్లను సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్, సంయుక్త కార్యదర్శి సామంతుల నర్సింగ్ రావు, గీస కనకయ్యలు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.

# చిగురుమామిడి మండల సమాఖ్యకు అద్దె బస్ మంజూరు

చిగురుమామిడి, ప్రభాత వార్త

ఇందిర మహిళ శక్తి పథకం లో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద్భంగా ఉదయ లక్ష్మీ మండల సమాఖ్య చిగురుమామిడి మండలానికి ఈ రోజు హైదారాబాద్ పరేడ్ గ్రౌండ్ లో సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా టీజీఎస్ ఆర్ టి సీ బస్సు అందుకోవడం జరిగింది. ఈ బస్సును సెర్ప్ సామాజిక పెట్టుబడి నిధి సిఐఎఫ్ ద్వారా 30 లక్షలు, మండల సమాఖ్య ద్వార 6 లక్షలతో మొత్తం 36 లక్షలతో బస్సు




కొనుగోలు చేసి టీజీఎస్ ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం వలన నెలకు 77,220 రూపాయలు మండల సమాఖ్య కు ఆదాయం సమకూరడం జరుగుతుంది. దీని వలన మండల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు.అదేవిధంగా సంఘాలలో చేరడానికి గతం లో వయోపరిమితి 1860 సంవత్సరాలకు బదులు నేడు 1565 కి మార్పు చేయడం వలన మహిళలు అత్యధికంగా సంఘాలలో చేరుటకు వీలవుతుందని తెలిపారు. ఇప్పటికే అందుతున్న వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లోన్ బీమా 2లక్షల వరకు, ప్రమాద భీమా 10లక్షల వరకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించింది. ఇలాంటి పథకాలు అమలు చేసినందుకు మండల సమాఖ్య తరుపున గౌరవ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణ శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గౌరవ పొన్నం ప్రభాకర్ మన హుస్నాబాద్ శాసనసభ సభ్యులు, అలాగే గ్రామీణాభివృద్ధి మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి డి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, డీ ఆర్ డీవో వి శ్రీధర్ గార్లకు ప్రత్యేక కృత్ణతలు తెలుపుతున్నట్లు ఐకేపీ ఏపీ ఎం మట్టేల సంపత్ కుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కోల హరిణి తెలిపారు.

# పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్

చిగురుమామిడి, ప్రభాత వా

చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలోని గ్రామ పురుషుల పొదుపు సంఘము వార్షిక మహాసభ అధ్యక్షులు మంతుర్తి రవి ఆధ్వర్యంలో శనివారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో సంఘము బడ్జెట్ గురించి సభ్యులందరికి వినిపించడంతో బాటు అలాగే నూతన కమిటీని కూడా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఇందులో అధ్యక్షులుగా డాక్టర్ నారగోని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బింగి రాజేంద్ర ప్రసాద్, పర్యవేక్షకుడిగా బింగి వెంకటేష్, గౌరవ సలహాదరుడిగా బింగి లక్ష్మినారాయణ, డైరెక్టర్లుగా వడియాల సుధాకర్ రెడ్డి, చీకుట్ల సదయ్య, కనగాండ్ల రాయకొమురు, వడియాల రవీందర్ రెడ్డి, జాగిరి కుమారస్వామి, వడియాల సంతోష్ రెడ్డి, శనిగరం రాజయ్య, బూర్ల కుమారస్వామి గార్లను సభ్యులందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణకురాలు మావురపు స్వప్న సంఘము సభ్యులందరు పాల్గొన్నారు

# మహిళా దినోత్సవ వేడుకలు

శంకరపట్నం, ప్రభాతవాశ్త

ంకరపట్నం మండలం కేశవపట్నం దేవసేన గ్రూప్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే ఈ మహిళా దినోత్సవాన్ని మహిళలు అందరం కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుకొని వేడుకలు నిర్వహించి నట్లు ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి పల్లె స్వరూప తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి, కళావతి, శ్రీదేవి,రాధా,మహేశ్వరి, శారద,స్వప్న,లక్ష్మి,వనిత,అఖిల,సుష్మ ,స్వప్న,రమ్య,లలిత మంగ,ఉమా,అనిత, కోమల కనకమ్మ,శాంత తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి కొండ సురేఖను కలిసిన ప్రణవ్

**-- హుజురాబాద్ లోని దేవాలయాల సమస్యలపై వినతి పత్రం అందజేత**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న దేవాలయల, అర్చకుల సమస్యలపై దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను శనివారం హైదరాబాద్ లోని వారి



నివాసంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అపర భద్రాద్రిగా పేరొందిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన కమిటి త్వరలోనే ఏర్పాటు చేసి, బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహిస్తామని మంత్రికి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని, దాంట్లో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ దేవాలయాల సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ప్రణవ్ తెలిపారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్, జెసిబి పట్టివేత

బోయినిపల్లి, ప్రభాత వార్త:

శనివారం పెట్రోలింగ్ డ్యూటీలో బోయినిపల్లి మండలం మర్ల పేట గ్రామం వైపు పెట్రోలింగ్ డ్యూటీ లో వెళ్లగా మర్లపేట గ్రామ శివారులో అక్రమంగా ఒక జెసిబి, మూడు ట్రాక్టర్లతో ఎనిమిది మంది విలాసాగర్ గ్రామానికి చెందిన వారు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ యజమానులను, ట్రాక్టర్లను, జెసిబి ని, డ్రైవర్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ తెలిపారు.

# హెచ్‌టిఆర్ కిసాన్ అగ్రిమాల్ పై కేసు నమోదు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో గల హెచ్‌టిఆర్ కిసాన్ అగ్రిమాల్ పై రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామానికి చెందిన రైతు ఎర్ర









అనిల్ కుమార్ తన మక్క క్షేత్రంలో డు పాంట్ పట్టేరా మందు కావాలని హెచ్‌టిఆర్ మాల్ కు వెళ్లి అడగగా దాని కంటే మంచి మందు ఉన్నదని, కెన్ బౌ జీఆర్ 4 కేజీ అను మందు ఇచ్చారు. ఆ మందు వాడగా తన బక్క చేను మొత్తం దెబ్బతిన్నదని రైతు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మొత్తం తన వ్యవసాయ క్షేత్రంలో మూడు ఎకరాల తొమ్మిది గుంటల మక్కా పంట మొత్తం 60 శాతం ఎండిపోయినదని రైతు తెలిపారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ తనకు నకిలీ మందును అంటగట్టి తన పంటను నాశనం కావడానికి కారకులైన హెచ్‌టిఆర్ కిసాన్ మాల్ పై చర్యలు తీసుకోవాలని రైతు తెలిపారు. రైతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మండల పోలీసులు తెలిపారు.

# మహిళా అభ్యున్నతి కోసం బాలవికాస చేస్తున్న కృషి అభినందనీయం

**-- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం**

జమ్మికుంట/హుజురాబద్, ప్రభాత వార్త:

మహిళ అభివృద్ధి కోసం బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాలవికాస సంస్థలోని మహిళా మహారాణులచే కాటన్ మార్కెట్ లో మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలందరూ అన్ని రంగాలలో ముందు ఉండాలనీ, మగవాళ్ళ కంటే మహిళలు ఏ రంగంలో కూడా తక్కువ కాదని అన్నారు. ప్రభుత్వ మహిళాభివృద్ధి కోసం అనేక పథకాలు తీసుకొస్తుందని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ కోటీశ్వరులు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు పూజింప, గౌరవింపబడతారో అక్కడ దేవతలు నివసిస్తారని అన్నారు. సమాజంలో ఆడ, మగ తేడా లేకుండా మగవాళ్ళతో సమానంగా ఆడవాళ్లను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల వికాస కో ఆర్డినేటర్లు సుమలత. స్వాతి, ఆసియా, అమూల్య, మహిళలు పాల్గొన్నారు.



# విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

**-- కాకతీయ విద్యా సంస్థల అధినేత ఆవిర్నేని సుధాకర్ రావు**

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుతూ మంచి ఉన్నతమైన స్థానంలో ఉండడంతో పాటు చదువుకున్న పాఠశాలకు తగిన గుర్తింపు తీసుకొని రావాలని కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు




అన్నారు. జమ్మికుంట పట్టణంలోని కాకతీయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాకతీయ విద్యాసంస్థల నుండి పదవ తరగతి రాస్తున్న 31వ బ్యాచ్ అని, కాకతీయ విద్యాసంస్థల్లో చదువుకున్న చాలా మంది విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నతమైన పదవులలో ఉండడంతో పాటు భారతదేశంలో ఐఏఎస్, ఐఆర్ఎస్ తో పాటు అనేకమంది ఇంజనీర్లు డాక్టర్లు ఈ పాఠశాలలో చదువుకున్న వారు ఉండడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా శివ పంచాక్షరి జపం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం (బొమ్మల గుడి)లో లోక కళ్యాణార్ధం తలపెట్టిన శివ పంచాక్షరి జపం ఐదు కోట్ల శివ పంచాక్షరి జపం చేసి స్వామివారికి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా పంచామృతాలతో రుద్రాభిషేకం భక్తజన సమూహం మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం అన్నపూర్ణ సేవా సమితి భవాని భజన మండలి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ చే అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు. అనంతరం అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారికి చికిత్స అందించి మానవత్వం చాటిన డాక్టర్ చందన

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని వావిలాల - తనుగుల మార్గ మధ్యంలో రోడ్డు ప్రమాదం జరిగింది. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ తన కుటుంబ



సభ్యులతో ద్విచక్ర వాహనంపై వస్తుండగా కారు ఢీకొట్టింది. సంఘటన స్థలంలో ఉన్న వావిలాల డాక్టర్ మొలుగు చందన వెంటనే క్షతగాత్రులకు చికిత్స అందించి మానవత్వం చాటుకున్నారు. డాక్టర్ చందన అందించిన చికిత్స పట్ల ప్రయాణికులు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

## పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవ వేడుకలు



ఓదెల ప్రభాతవార్త. ...

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని శనివారం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలోయస్ ఐ దీకొండ రమేష్ అధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలతో పాటు మహిళ పోలీస్ సిబ్బందికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా యస్ ఐ రమేష్ మాట్లాడుతూ మహిళలు ఏదో ఒక్క రంగంలో కాకుండా విద్య, వైద్య ,పారిశ్రామిక, అంతరిక్ష ఇలా అన్ని రంగాల్లో రాణించడం హర్షనీయమని అన్నారు. అన్ని రంగాల్లోనూ మహిళలు పోటీ పడుతున్నారని వారికి ఎవరు సాటి రారని మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువ, ప్రపంచానికి వెలుగు చూపేది మహిళ అని పురుషులతో పోటీపడుతూ ఉద్యోగ అవకాశాల్లో, విధుల్లో వారితో సమానంగా మహిళలు పని చేయడం గొప్ప విషయం అని తెలిపారు. పురుషుల కన్నా మహిళకే పట్టుదల ఎక్కువ అని, మహిళలు ఉద్యోగాలలో అలాగే ఉన్నతంగా ఆలోచించిన మహిళ తన కుటుంబాన్ని ఉన్నత స్థాయికి చేర్చే సత్తా మహిళకు ఉంటుందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పోలీస్ శాఖలో తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మహిళా సాధికారత తోటే అభివృద్ధి సాధ్యం అని, ప్రతి ఒక్క మహిళ కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని . అనంతరం మహిళా పోలీస్ సిబ్బంది ప్రవల్లిక, రజిత, భారతిమ్మని సన్మానిచినారు. ఈ కార్యక్రమంలో ఏయస్ఐలు సుధాకర్, వీరస్వామి, రత్నాకర్, లక్ష్మి రాజం, హెచ్ సి కిషన్, శ్రీనివాస్, రాము, రాజేందర్, శివ శంకర్, రాజు, హరీష్, సతీష్ పాల్గొనారు.

## సుల్తాన్పూర్ లో మహిళా ఆరోగ్య శిబిరం

ప్రభాతవార్త ఎలిగేడు

శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజా చిన్న జీయర్ స్వామి వారి సౌజన్యంతో మహిళ ఆరోగ్య వికాస కేంద్రం సమన్వయకర్త మాధవి రవీంద్ర బృందం కరీంనగర్ వారి సౌజన్యంతో శనివారం ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ లో మహిళా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు 100 మందికి వీఐఏ పరీక్షలు నిర్వహించి జనరల్ వైద్య సేవలు అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అశోక్ రావు రవీందర్రావు పద్మజ వికాస తరంగిణి ప్రెసిడెంట్ గౌతమ్ రావు జిల్లా కార్యదర్శి కిషన్ వెంకటేశం సుల్తాన్పూర్ మాజీ సర్పంచ్ అర్చన పెల్లి వెంకటేశ్వరరావు మాలతీ దేవేందర్రావు వైద్య శిబిరానికి వసతులు కల్పించి భోజన సౌకర్యం కల్పించారు

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండలం హరిపురం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మహిళలను ఘనంగా సన్మానించి అనంతరం సీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అమూల్యమైనది అని వారి శక్తి, త్యాగం, ప్రేమ, పట్టుదల మాకు ఎంతో స్ఫూర్తి అని కొనియాడారు ప్రతి మహిళ గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం పొందే సమాజం కోసం పని చేస్తాం అని అన్నారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలను మహాలక్ష్మిలుగా తీర్చిదిద్దామని తెలిపారు గ్రామ ప్రజలు మహిళ రైతులతో కలిసి మహిళలను ఘనంగా సన్మానించి సీట్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో హరిపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ , నాయకులు గాజుల శివశంకర్ , అసరి పెద్ద ఎర్రయ్య , గుండేటి క్రిష్టస్వామి , అటెపల్లి మధు , మల్లయ్య , తుమ్మల మల్లయ్య , సదయ్య , బేరం శీను గుండేటి రాజమ్మ , పూదరి సరోజన , కాసారపు సరోజన ,రామ , లక్ష్మి ,అటెపల్లి సరమ్మ , లక్ష్మి సరమ్మా , ఐలి మంగమ్మ పాలకుర్తి సువర్ణ , గంధం సంధ్య ,తదితరులు పాల్గొన్నారు

## సెక్టార్ 3 సింగరేణి పాఠశాలలో సంబరాలు

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్కాలనీ సెక్టార్ 3 సింగరేణి పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా టీచర్స్కి వివిధ ఆటల పోటీలు నిర్వహించి, ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన శిక్షణా తరగతులు

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.



నిమ్లో మైనింగ్ విభాగంలో ఫాస్ట్ క్లాస్ పాస్ ఉత్తీర్ణత సాధించిన 190 మంది అభ్యర్థులకు 6 బ్యాచీలుగా నిర్వహించిన శిక్షణ తరగతులు ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి జీఎం హెచ్ఆర్డి కార్పొరేట్ హబీబ్ హుస్సేన్, ఏరియా జీఎం బి.వెంకటయ్య ముఖ్య అతిథిలుగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, చక్కటి పని సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. శిక్షణ ద్వారా నేర్చుకున్న విషయాలను విధినిర్వహణలో వినియోగించుకోవాలని సూచించారు. అన్ని విధాలుగా అనుభవాన్ని, పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ అవగాహనతో పని చేస్తూ భవిష్యత్తులో బావితరాలతో కంపెనీని ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓసిపి3 ప్రాజెక్ట్ అధికారి ఎస్.మధుసూదన్, డిజిఎం నిమ్ ఎస్డిఎం హుస్సైనీ, డిజిఎం ఐఎస్ఓ ఎస్ఎంటిసి ఆర్జీ 2 జివిఎన్ విజయ్ కుమార్, శిక్షణ తరగతుల వచ్చిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో మేకలు మృతి

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామం కు చెందిన కొండ గంగమ్మ రమేష్ మేకలను పెంచుకుంటున్నారు.కుక్కలు మేకల పై దాడి చేయగా మూడు మేకలు చనిపోయాయి.సుమారుగా 20 వేల రూపాయల నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు.నిరుపేద కుటుంబం కావడంతో తమను దాతలు ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో శనివారం రోజున బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకెండ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల క్రీడా పోటీలను పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికే కాకుండా మంచి ఆరోగ్యానికి సహకరిస్తాయని, క్రీడలలో గెలుపు,ఓటములు సహజమని,నేటి ఓటమి రేపటి గెలుపుకు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని,ఒక క్రీడలలోనే కాదు,నేటి మహిళలు ప్రతి రంగంలో ముందుండి రాణించాలని,దానికి తగ్గ పట్టుదల, కృషి తో కష్టపడి పని చేసి ముందుకు వెళ్లి,అత్యున్నత శిఖరాలను అదిరోహించాలని తెలియజేయడం జరిగింది.మహిళలను శాలువాతో ఘనంగా సన్మానించి,అనంతరం కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు.క్రీడల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి,మహిళా గ్రూపు సీఏ లు గుర్రం వసంత,బుర్ర స్వప్న, ఏఎన్ఎంలు,పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులతో పాటు నాయకులు తొగరు శ్రీనివాస్,కొండపల్లి కృష్ణమూర్తి, గజ్జెల సతీష్,గుర్రం స్వామి, మామిడిపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని గోదావరిఖని అదనపు జిల్లా న్యాయ మూర్తి. డాక్టర్.టీ.శ్రీనివాస రావు అన్నారు .మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖని అదనపు జిల్లా న్యాయ స్థానం లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు.అవని లో సగం ఉన్న మహిళలలు అవకాశాల్లో సగం ఉండాలన్నారు.స్త్రీ లేనిది జననం లేదని,ఎక్కడైతే స్త్రీలు పూజింప బడుతారో అక్కడ బోగా భాగ్యాలు విలసిల్లుతాయన్నారు.అన్నిరంగాల్లో మహిళా ల పాత్ర అమోఘమైనదన్నారు.స్త్రీల అభివృద్ధికి ప్రతి ఒక్కరి పాటు పడాలన్నారు.ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ ,ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్ ,ఏ జి పి శాంతన్ కుమార్ ,కిషన్ రావు ,సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు సి హెచ్ శైలజ,పాత అశోక్ ,సంజయ్ కుమార్ ,మహిళా ఉద్యోగులు ,న్యాయవాదులు ఉన్నారు.

## బియ్యం, నిత్యవసర సరుకుల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని విఠల్ నగర్లో గల అమ్మ పరివార్ ఆశ్రమంకు నాగారం గ్రామ పంచాయతీ శాలపల్లికి చెందిన మహిళలు 50 కిలోల బియ్యం, 5వేల రూపాయల విలువజేసే నిత్యవసర సరుకులను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తిని నాగమణి గౌడ్, కుందరపు లక్ష్మి, కుందరపు వెంకటమ్మ, కొండి పద్మ, బండి పద్మ, బండి రజిత, బండి లక్ష్మి, బొద్దున కనకమ్మ, కొయ్యడ రమ, కొయ్యడ లావణ్య, కుందారపు స్వరూప, కుందారపు విజయ, శాంతమ్మ, ముత్యం తిరుపతమ్మ, సొల్లు లక్ష్మి, సొల్లు రాజేశ్వరి, నాగమణి, శోభ, స్వప్న, సరిత, లలిత, లచ్చుమ్మ, శైలజ, లావణ్య, స్వాతి, రాజేశ్వరి, శారద, వసంత తదితరులున్నారు.

## నేడు జాకబ్ విగ్రహ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

నేడు గోదావరిఖని న్యూ అశోక్ టాకీస్ ముందు ప్రజా కళాకారుడు, సిపిఐ నాయకుడు జాకబ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇప్టా జాతీయ నాయకులు కవ్వంపల్లి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం స్మారక సభ భాస్కర రావు భవన్లో జరుగుతుందని తెలిపారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యలతోపాటు వివిధ రాజకీయ, ట్రేడ్ యూనియన్ నాయకులు హాజరవుతారని తెలిపారు. సింగరేణి కార్మికులు, కళాభిమానులు, సిపిఐ, ఎఐటియుసి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మహిళలకు 33శాతం రిజర్వేషన్ల ను కల్పించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు 33శాతం రిజర్వేషన్ల ను వెంటనే కల్పించాలని తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు డిమాండ్ చేశారు. గోదావరిఖని టిడిపి కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా రామగుండం నియోజకవర్గ మహిళామణులు అందరికి ప్రపంచ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్త్రీ లేకపోతే జననము లేదు, స్త్రీ లేకపోతే జీవము లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే సృష్టే లేదని, ఆమె పుట్టినప్పటి నుంచి కూతురుగా, సోదరిగా, స్నేహితురాలిగా, అలిగా, అమ్మగా, ప్రతి దశలోనూ ప్రేమను పంచుతూ నేటి పోటీ ప్రపంచంలో అన్నిరంగాలలో ముందుకు దూసుకుపోతున్న మహిళలకు వందనాలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రిజర్వేషన్లను వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలపై ఆత్యాచారాలు, దాడులు జరగకుండా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

## సిఇఆర్ క్లబ్ మహిళలకు ఆటల పోటీలు



యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ2 ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సిఇఆర్ క్లబ్లో ఏరియాలోని యైటింక్లయిన్కాలనీ, పోతన కాలనీ మహిళలు, పరిసర ప్రాంత మహిళలకు పలు రకాల ఆటల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 12న సిఇఆర్ క్లబ్లో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, సేవా కో ఆర్డినేటర్ బి.దేవరెడ్డి తదితరులున్నారు.

# అన్ని రంగాల్లో తమదైన శైలిలో రాణిస్తున్న మహిళలు

**డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కే.స్వప్నారాణి**

**గాయత్రిలో అట్టహాసంగా మహిళా దినోత్సవ వేడుకలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఐఎఎస్, ఐపీఎస్, డాక్టర్లుగా, లాయర్లుగా, ఇంజనీర్లుగా, ఉపాధ్యాయులుగా, సాఫ్ట్వేర్, ఆర్మీ ,నేవీ వ్యాపార రాజకీయ రంగాలలో తమదైన శైలిలో ముందుకు దూసుకెళ్తున్నారని డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్



అథారిటీ సెక్రటరీ కే.స్వప్నారాణి అన్నారు. శనివారం పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కే.స్వప్నారాణి హాజరై మాట్లాడారు. పనిచేసే ప్రదేశాలలో మహిళలపై అక్రమాల గురించి, సైబర్ నేరాల గురించి సోషల్ మీడియాలో జరిగే వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. మహిళలు ప్రతి రంగంలో ముందంజలో ఉండాలని తెలియజేశారు. గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవి మాట్లాడుతూ ఈ స్థాయి నుండి కష్టపడి చదివి మీ యొక్క తల్లిదండ్రుల కలలు సాధించాలని, భవిష్యత్తులో మంచి పునాదులు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన స్వప్న రాణిని, రజనీ దేవిని, ఉపాధ్యాయినీలను ఘనంగా సన్మానించారు. ఈ

## ఎల్.ఆర్.ఎస్. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**అనధికార లే ఔట్ల క్రమబద్దీకరణకు అవకాశం ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25 రాయితీ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

అనధికార లే ఔట్ల క్రమబద్దీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ కోసం సద్వినియోగం చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ శనివారం ప్రకటనలో తెలిపినారు. ఎల్.ఆర్.ఎస్ 2020 రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 25 లక్షల దరఖాస్తులు వచ్చాయి. గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్దీకరణ అయింది. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుంది. ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్దీకరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31వ తేదీ వరకు క్రమబద్దీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25 శాతం మినహాయింపు ఉంటుంది. సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్దీకరిస్తారు. జిల్లాలో 42వేలకు పైగా దరఖాస్తులు క్రమబద్దీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్దీకరణ చేసుకోవాలి. ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25 రాయితీ పొందాలి. జిల్లాలో 42,942 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. అందులో 34229 దరఖాస్తులు ప్రాసెస్ చేయబడినవి.



ఇంకా మిగిలిన దరఖాస్తులు వివిధ దశల్లో పెండింగ్లో ఉన్నాయి. 2020 సంవత్సరంలో రూ 1000/ కట్టి ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారి అర్జీల పరిశీలన ప్రారంభమైంది. తమ ప్లాటు రెగ్యులరైజ్ చేసుకునే వారికి ప్లాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న వాటి వాల్యుయేషన్ ప్రకారం ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు ఫీజు వేస్తారు. దీంతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారికి లాభం జరుగుతుంది. 2020 సంవత్సరంలో అప్లికేషన్ చేసుకున్నవారు తమ తమ పురపాలక, సంబంధిత కార్యాలయాల్లో సంప్రదించి తమ ప్లాటును రెగ్యులరైజ్ చేసుకోగలరు.

## రహీంఖాన్ పేటలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో కేంద్ర సాయ మంత్రి బండి సంజయ్ ఆదేశాల మేరకు శనివారం సిసి రోడ్డు పనులు ప్రారంభించారు .గ్రామములో మిగిలి పోయిన మట్టి రోడ్లను త్వరలోనే సిసి రోడ్లుగా మార్చడానికి కేంద్ర మంత్రి సాయముతో పూర్తి చేస్తామని బిజెపి జిల్లా బాధ్యులు బత్తిని స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని సాయ గౌడ్, తిప్పారపు శ్రవణ్, వడ్జేపల్లి శ్రీకాంత్, చిమ్మనగొట్టి శ్రీనివాస్, సాయిప్రసాద్ రెడ్డి, చొప్పరి వంశీ, మాజీ సర్పంచ్ పరుశురాం, బత్తిని నారాయణ, పూదరి మల్లయ్య, కనకయ్య, పూదరి అంజయ్య, పొన్నగంటి తిరుపతి, ఏనుగుల పరశురామ్, ఏనుగుల బుచ్చయ్య, దామ అంజయ్య, ఉత్కం పరుశురాం, కత్తి వీరయ్య, నార్ల శ్రీనివాస్, తోత్తుల ఎల్లయ్య, రమేష్, ఏనుగుల మహేందర్ పాల్గొన్నారు.

## కాలువల మరమ్మత్తులకు అంచనాలు సిద్ధం చేయాలి

**నీటిపారుదల శాఖ అధికారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశం**

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



ఆయా మండలాల్లో రైతులు వేసిన పంటలు ఎండి పోకుండా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశించారు. శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో నీటిపారుదల శాఖ అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతగిరి, మధ్య మానేరు నది నుంచి విడుదలయ్యే నీటితో ఇల్లంతకుంట, గన్నేరువరం, బెజ్జంకి మండలాల్లోని గొలుసుకట్టు చెరువులను నింపాలని వెంటనే నింపాలని తెలిపారు. ఎండలు తీవ్రమవడముతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని సూచించారు. పూర్తి అయిన కాలువల ద్వారా సత్వరమే నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పంటలు ఎండిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సంబంధిత అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని, రోజువారీగా పర్యటనలు చేస్తూ కాలువల వద్ద పరిస్థితిని సమీక్షించాలన్నారు. అంతే కాకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన దాచారం, బోటిమీదపల్లె, పెద్దలింగాపూర్, రామోజీపేట గ్రామాల కాలువ పనులు చేపట్టేందుకు వీలుగా అంచనాలు సిద్ధం చేయాలని కోరారు. అంచనాలు తయారవగానే నిధులు మంజూరు చేయిస్తానని ఆయన చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, నీటిపారుదలశాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ వేణుబాబు, డీఈలు సీతారామరాజు, దేవేందర్, ఇల్లంతకుంట తహశీల్దార్ ఫారుఖ్ పాల్గొన్నారు.

## బిక్కవాగు బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని నిరసన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలములోని అనంతారం బిక్క వాగు పై అసంపూర్తిగా నిర్మించిన బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు శనివారం నిరసనకు దిగారు . 2016 2017 సంవత్సరం లో ప్రారంభించిన పనులు ఇప్పటి వరకు పూర్తి కాలేదని తెలిపారు. గత ప్రభుత్వానికి ఎన్నో సార్లు విన్నవించినా ఫలితం లేదని గ్రామస్తులు అన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రం నుండి జిల్లెల్ల కి వెళ్లే ప్రధాన రోడ్డు, అని నిత్యం వందలాది వాహనాలు ఈ బ్రిడ్జి పై నుండి వెళ్తాయని, ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి పనులు పూర్తి అయ్యేలా అధికారులను ఆదేశించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమం లో అక్కెం నాగరాజు, వెంకటేష్, రాజు, చింటూ, భాస్కర్, అంజి, విన్ను, కిరణ్, హరి, రాకేష్, అభి, చంద్రం, మధు, నాగరాజు, నర్సయ్య, కిట్టయ్య, జయపాల్, గణేష్, రాజ్ కుమార్, బిట్టు, అరవింద్, శివ, అఖిల్, కిరణ్, ఉపేందర్, ఎల్లయ్య, మల్లేశం, రిషి, ప్రవీణ్, అశోక్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లు మంజూరు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకై న రైతులకు ప్రత్యేక కార్యాచరణ అవలంబిస్తూ యుద్ధప్రాతిపదికన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని పెద్దపల్లి సర్కిల్ సూపెరింటెండెంగ్ ఇంజనీర్ కె.మాధవ రావు తెలిపారు. సర్కిల్ పరిధిలో 2024 వరకు 72800 వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను ఉన్నాయని, కొత్తగా 2024 సంవత్సరానికి, 2025 ఫిబ్రవరి వరకు 1048 సర్వీసులను మంజూరు చేశామని, మొత్తంగా 73800 సర్వీసులు ఉన్నాయని వివరించారు. 2023 సంవత్సరంతో పోల్చుకుంటే దాదాపు 6శాతం పెరిగిందని అన్నారు. వ్యవసాయ సర్వీసుల మంజూరుకు తీసుకోవాల్సిన అన్ని సత్వర చర్యలు తీసుకుంటూ త్వరితగతిన రిలీజ్ చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సరిపడా మెటీరియల్ (పోల్లు, కండక్టర్లు, ట్రాన్స్ఫార్మర్లు) అంత సిద్ధం చేసుకున్నామని, పంట కోతలు కాగానే ఏప్రిల్, మే, జూన్ నెలలో వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతం చేస్తామని తెలిపారు. రైతులకు వ్యవసాయ సర్వీసుల మంజూరుకు అన్ని ఏర్పాట్లు చేసుకొని వెనువెంటనే మంజూరు చేసేందుకు ఆహర్నిశలు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. వ్యవసాయ బోరులకు, బావులకు కరెంట్ కావలసిన వారు మీ పొలం తాలూకా రిజిస్టర్ నకలు కాఫీ, విలేజ్ అసిస్టెంట్ సర్టిఫికెట్లను తీసుకొని మీ దగ్గరలో ఉన్న మీ సేవా కేంద్రానికి వెళ్ళి, 5 హెచ్పి మోటార్స్ కు అప్లై చేయాలని, అందరికీ సాధ్యమైనంత తొందరగా కరెంట్ కనెక్షన్ ఇస్తామని తెలిపారు.

## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

సెస్ చైర్మన్ చిక్కాల రామారావ్

**విద్యుత్ ఘాతంతో మృతి చెందిన మహిళ కుటుంబానికి 5 లక్షల రూపాయల నష్టపరిహారం అందజేత**

తంగళ్ళపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామానికి చెందిన మధు ప్రియ అనే మహిళ గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందగా ఆ మహిళ కుటుంబానికి సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ఐదు లక్షల రూపాయల చెక్కును సెస్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుప్రియ అనే మహిళ వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రాణం ఎంతో విలువైందని వినియోగదారులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సెస్ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయిన మహిళ కుటుంబానికి అండగా ఉండేందుకు ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం అందివ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ మధుకర్, ఏ ఏ ఓ దేవేందర్, లైన్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్ల రావు, లైన్మెన్ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు నవీన్ రావు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే ఉద్యమల గడ్డమీద

**బిఆర్ఎస్ నేత జక్కుల నాగరాజు**

**అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకులపై ఫిర్యాదు..**

తంగళ్ళపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాట్ల మధు కు కొందరు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం అర్ధరాత్రి ఫోన్ చేసి బెదిరించారని మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మండల బిఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గజబింకర్ రాజన్న, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు లు మాట్లాడుతూ దళిత బిడ్డ అయినటువంటి మాట్ల మధు ను పట్టుకొని అర్ధరాత్రి ఎట్ల పడితే అట్ల మాట్లాడడం చాలా సిగ్గుచేటు అన్నారు. గత పది సంవత్సరాలు మేము అధికారంలో ఉన్నాం కానీ ఇలా కాంగ్రెస్ నాయకులపై విమర్శలు చేయలేదన్నారు. కాంగ్రెస్ నాయకులు కావాలని మాపై వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారు అని పేర్కొన్నారు. ఎవరైతే శుక్రవారం రోజు ఫోన్ చేసి బెదిరించారో వారిని వెంటనే అరెస్టు చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, మండల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

